# అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సంఘీభావం

**- సమ్మె న్యాయబద్ధమైనన్న ఆప్**



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు జీతాలు పెంచుతామని మాటిచ్చి తప్పడం వల్ల, అందుకు చేపట్టిన సమ్మెకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా మాట్లాడుతూ జీతాలు పెంచాలని కోరుతూ సమ్మె నిర్వహించడం న్యాయబద్ధమైనన్నారు. వారి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉంటున్న అంగన్వాడీలకు ఎందుకు పెంచడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు సమ్మెలతో తమ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు విద్య, గర్భిణీ స్త్రీలకు అందే పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి.. అంగన్వాడీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 14 డిసెంబర్ 2023 : పేజీలు 13

# రాయచోటి టిడిపి హీరో ఎవరు...జీరో లెవరు?

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గం టిడిపి టికెట్ 99 శాతం నాకే వస్తుందంటూ ఒక నాయకుడు. దాదాపుగా టికెట్ నాకు ఖరారయిందంటూ మరో నాయకుడు. నాకు తప్ప మరెవరికి ఇవ్వరని మరో ఇంకో నాయకుడి ధీమా. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి నిన్నటి వరకు ఎవరికి తోచిన రీతిలో వారు ప్రచారం ముమ్మరంగా చేసుకుంటున్నారు. ఇది ప్రజల్లో మరో రకంగా సాంకేతాలు వెళ్తాయన్న ఆలోచన వారికి లేకపోలేదు. టిడిపి నాయకులందరూ ఒక తాటిపై నడవాలన్న ఆలోచన అధిష్టానానికి ఉండవచ్చును. కానీ 'పాత రోత' అన్నట్లు రాయచోటిలో దేశం అభ్యర్థిగా ఎవరికి ఎంపిక చేసినా నియోజకవర్గ నాయకుల్లో ఐక్యత లోపిస్తుందని భావించి 'కొత్త వింత'గా అత్యధిక ముస్లింలు వున్న రాయచోటిలో మరో కొత్త మైనార్టీ నేతను అభ్యర్థిగా రంగం లో దింపాలని ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అత్యధిక ముస్లిం మైనార్టీలు ఉన్న రాయచోటిలో ఓటు బ్యాంకు అంతా కాంగ్రెస్ పార్టీదే అన్నది జగమెరిగిన సత్యం. అధికార పార్టీలో కొంత వ్యతిరేకత రావడంతో ఆ ఓటు బ్యాంకు అంత కాంగ్రెస్ వైపు మళ్లించి మిగిలిన కొన్ని సామాజిక వర్గాలకు చెందిన ఓట్లు జనసేన, కమ్యూనిస్టు పార్టీలు లాగితే నియోజకవర్గంలో టిడిపి ఓట్లు ఒకటి కూడా చీలే అవకాశం లేదు. కనుక టిడిపి అభ్యర్థిగా ఎవరు పోటీ చేసినా గెలిచే సూచనలు, మంచి ఫలితాలు ఉంటాయని ఆశిస్తూ అధిష్టానం తమ అభ్యర్థిని ఎంపిక చేసి గెలిపించు కోవడానికి అవసరమైన కసరస్తు చేస్తూ వినూత్న ప్రణాళికను రూపొందించుకుంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాయచోటి నియోజకవర్గం టికెట్ ఎవరికో ఇంతవరకు ప్రకటించకపోవడం తో పార్టీ పట్ల విశ్వాసంగా, ఎంతో ఉత్సాహంగా ఉన్న తెలుగు తమ్ముళ్లు నిరుత్సాహా పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టానం రాయచోటి నియోజకవర్గం టిడిపి టికెట్ ఎవరికి కేటాయిస్తుందో, ఎవరికి కేటా యించదో అర్థం కాక నియోజకవర్గ ప్రజలతో పాటు టిడిపి ప్రధాన కార్యకర్తలు, అభిమానులు తల గో క్కుం టున్నారు. గతంలో టిడిపి టికెట్ ఆలస్యంగా ప్రకటించడంతో నే 2009, 2012 (ఉప),2014, 2019లో ఒకసారి కాంగ్రెస్ హస్తం, మూడుసార్లు వైసిపి ఫ్యాన్ గాలి వీచింది. దీంతో వరుసగా నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీ కంచుకోట రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని పోగొట్టుకున్న దని పలువురు రాజకీయ మేధావులు, విద్యావంతులు అనుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణంగా స్థానిక సమస్య లే ప్రభావితం చేస్తాయి. దానికి తోడు నాయకుల పై ప్రజా వ్యతిరేకత కీలక పాత్ర వహిస్తుంది. సాధారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న అధిక ధరలు, నిరుద్యోగం, కుల వివక్షత, బీసీల కులగణన, విద్య, వైద్యం, రోడ్లు, రహదారులు, ఉపాధి అవకాశాలు మొదలైన సమస్యలను దృష్టిలో పెట్టుకొని స్థానికులు ఓటు వేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నియోజక వర్గంలో ప్రత్యర్థి పనితీరును ఎండగడుతూ టిడిపి ఐక్య కార్యాచరణ వ్యూహాలు లేకపోవడం తోనే తెలుగు దేశం పార్టీ పోరాడలేక పోయి మూడు, నాలుగు సార్లు ఓడిపోయింది. దేశం నాయకుల్లో ఐక్యత లోపిం చడంతో నే నాలుగు సార్లు తెలుగు తమ్ముళ్లు పట్టు కోల్పోయి తమ సమీప అభ్యర్థి విజయానికి వారే కారణమయ్యారు. సిట్టింగ్ ఎమ్మెల్యేని గద్దెదింపడం లక్ష్యంగా 2024లో వచ్చే ఎన్నికల్లో దేశం శ్రేణులు అందరూ ఒకటై ఎలాగైనా సరే, ఎవరైనా సరే, వైకాపా అభ్యర్థిని ఓడించి అసెంబ్లీ గేట్ తాకకుండా సగౌరవంగా ఇంటికి సాగనంపాలని గట్టిగా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గానికి టిడిపి హీరో ఎవరు? జీరోలెవరు? రెండు వారాల్లో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అభ్యర్థి పేరు ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి ఐక్యంగా నియోజవర్గంలో ని అన్ని మండలాలలో సైకిల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఏది ఏమైనప్పటికీ ఈసారి వైసిపి టిడిపి మధ్య గట్టి పోటి ఉంటుంది. దివంగత ముఖ్యమంత్రి రాజన్న బిడ్డ వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో కీలక పాత్ర పోషిస్తారని పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ప్రకటించిన విషయం అందరికి తెలిసిందే. అదే గనుక జరిగితే, ఆమె బాధ్యతలు చేపడితె మాత్రం పాత కాపులను తిరిగి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతాయి. రాయచోటిలో కాంగ్రెస్ పార్టీ కి పూర్వవైభవం వచ్చి 2009లో ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చిన మెజార్టీ 11004 ఓట్లు వచ్చా యన్నది అందరి తెలిసిందే. నిన్న కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఆంధ్ర ప్రదేశ్ లోని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాలలో ప్రత్యేక హోదా, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి రూ.2,500 లు, ఆరోగ్య నిధి నుంచి పది లక్షలు, గడప, గడపకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తే, బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారిన పార్టీల అభ్యర్థులకు ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించిన ఆశ్చర్య పోవాల్సిన అవసరంలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజలు ఎప్పుడు ఎటువైపు మొగ్గుచూపుతారో ఎవరికి అర్థం కాదు.

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష,**
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ముసాయిదా ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా, బుధవారం ఉదయం జంక్ ఓటర్ల జాబితా మరియు ఒకే ఇంటి నెంబర్ మీద పది అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితా పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.... జంక్ ఓటర్ల తొలగింపులో మరియు ఒకే ఇంటి నెంబర్ మీద పది అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితా ను పరిశీలించి చర్యలను తీసుకోవడంలో మంచి పురోగతి ఉందని, వచ్చే వారంలో జరగబోయే సమీక్ష కల్లా పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఎన్నికల ప్రధాన అధికారితో మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో... ఒకే ఇంటి నెంబర్ మీద 10 అంతకన్నా ఎక్కువ ఓటర్ల జాబితా పెండింగ్లో లేవని, జంక్ ఓటర్ల జాబితాలో పరిశీలనలో ఉన్న మిగిలిన జాబితాను 16వ తేదీ లోపల పూర్తి చేస్తామని తెలిపారు. సమీక్ష అనంతరం, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎలక్షన్ సెల్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు నమోదుపై కలెక్టర్ బాధ్యత వహించలేదు

**- హైకోర్టుకు వెళ్తాను అన్న కిషోర్**



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న అధికారులతో పాటు కలెక్టర్ పీలేరు ఇంచార్జ్ ఎన్నికల అధికారి బాధ్యత వహించడం లేదని 15 సంవత్సరాలలోపు ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేయడం టిడిపి అభిమానుల ఓట్లు తీసివేయడం ఒక ఓటు రెండు చోట్ల ఉండటంతో బిఎల్ఓ లను వాలంటీర్లను తమ సొంత సేవకులు లాగా వాడుకుని అక్రమాలకు పాల్పడుతున్న వారిపై జనవరి 15వ తేదీ తర్వాత హైకోర్టుకు వెళ్ళనున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ,పీలేరు ఎన్నికల అధికారి గోపాలకృష్ణ, సలహాదారుడు సహదేవ రెడ్డి తో పాటు ఆరు మంది ఎమ్మార్వోలపై మండిపడ్డారు. మీరు ఎన్ని కుయుక్తులు చేసినా అధికారంలోకి వచ్చేది టిడిపి మాత్రమే అని ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో నాతోపాటు శాసనసభ్యులు అభ్యర్థులు అందరూ గెలుస్తారని చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన తెలిపారు.



## ప్రొద్దుటూరు నుండి తిరుమలకు భక్తుల పాదయాత్ర

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని తాళ్లమాపురం గ్రామం నుండి బుధవారం శ్రీవారి భక్తులు తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. తాళ్లమాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వాటర్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో సాగుతున్న ఈ పాదయాత్రలో తోట రమణ, చుండూరు వెంకట సుబ్బయ్య, వెంకట కళ్యాణ్, మార్తల రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్ న్యూస్:** నేడు గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ శివ దినేష్ వెల్లడించారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్ రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపి గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్** : 2024 10వ తరగతి పరీక్షలలో తాళ్లమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రొద్దుటూరు ఉపవిద్యాశాఖాధికారి కృష్ణప్ప తెలిపారు. మండల పరిధిలోని తాళ్లమాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల లోని మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, జగనన్న గోరుముద్ద నిల్వలను పరిశీలించారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, డైరీలు పరిశీలించారు. ఉపాధ్యాయుల సమావేశంలో పాఠశాల చాలా బాగుందని, విద్యార్థుల స్థాయి బాగుందని, ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథరెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలి..

**చిన్నమండెం మేజర్ న్యూస్:** చిన్నమండెం మండలంలోని బోనమల గ్రామంలో పర్యటించిన కేంద్ర కరవు బృందంలికరవు బృందానికి రైతులు, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి విన్నవించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులను ఎప్పుడూ చూడలేదు, విత్తనం నాటిన నుండి వర్షం జాడలేదు ,అర కొర పెట్టిన పంటలు నిలువునా ఎండిపోయాయి రైతులను ఆదుకోవాలని చిన్నమండెం మండలం బోనమల గ్రామంలో పర్యటించిన కేంద్ర కరవు బృందానికి రైతులు, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డితోకలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి విన్నవించారు. బోనమల గ్రామ నూతన సచివాలయ భవనంలో తొలుత పంట నష్టాల ఫోటో ఏక్సిబిషన్ ను కేంద్ర కరవు బృంద సభ్యులు పొన్నుస్వామి ,మహేష్ కుమార్, కైలాష్ సంకళా ల బృందం తిలకించారు అనంతరంకేంద్ర కరవు బృందం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఫోటో ఎక్జిబీజన్ ద్వారా రైతులు, అధికారులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చిన్నమండెం మండలంలో నెలకొన్న కరవు పరిస్థితులు తెలిపే ఫోటోల ద్వారా వివరించారు. వర్షపాతనివేదికలను వివరించారు. బోనమలకు చెందిన రైతులు కృష్ణమ్మ, రాజారెడ్డి, రెడ్డెప్ప లు తాము పండించిన వేరుశనగ, వరి పంటలు నష్టపోయిన విధానాన్ని వివరించారు. కరవు బృందానికి అధికారుల నివేదికలు... వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలత మాట్లాడుతూ రాయచోటి డివిజన్ లోని చిన్నమండెం, సంబేపల్లె , రాయచోటి మండలాలలో 7వేల హెక్టార్ల భూములలో సాధారణ సాగు కావాల్సి ఉండగా, 2450 హెక్టార్లలో పంటలు వేయడం జరిగిందని,835 హెక్టార్లలో వరి పంట దెబ్బతిందన్నారు పశుసంవర్ధక శాఖ డిడి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ రోజుకు 20 వేల లీటర్ల పాలు చిన్నమండెం మండలంలో సేకరణ జరుగుతోందన్నారు. ఉపాధిపథకం క్రింద మండలంలో 8124 జాబ్ కార్డులున్నాయని 7150 కార్డులు ఆక్టివ్ లో ఉన్నాయని,100రోజుల పనిదినాలకు 286, 80 పనిదినాలకు 1288, 50 పని దినాలకు 1916 జాబ్ కార్డులు చేయడం జరిగిందని ఏపిఓ తెలిపారు. సందర్భంగా ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాలు కురవకపోవడంతో సాగుచేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రభుత్వాలు స్పందించి కరువు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల వచ్చిన తుపాను ప్రభావం కూడా నియోజక వర్గంలో ప్రభావం చూపలేదన్నారు. జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని కోరారు. సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకుడు బాబు రెడ్డి,తహసీల్దార్ శ్రీరాములు నాయక్, ఎంపీడీఓ దివ్య, ఏవో గీతా, కోఅప్షన్ నెంబర్ గౌష్ సాబు,ఎంపీటీసీలు వెంకటప్ప నాయుడు,రెడ్డెప్ప, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, ఆఫ్రోజ్,జిల్లా విజిలేన్స్ కమీటీ నెంబర్ చుక్క అంజన ప్ప,రైతులు శ్రీనివాసులు, క్రిష్ణ, సుబ్బమ్మ, చిన్న పాపిరెడ్డి, జయన్న, రామమోహన్ రెడ్డి,వెంకటరమణ, వైసీపీ నాయకులు చంద్రపాల్ రెడ్డి, జేసీపీ శేఖర్,అమరకాంత్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, గురివి రెడ్డి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు


## RAYACHOTY MUNICIPALITY

**'ap eprocurement Tender Notice'**

Rc.No.1624/2020/E1 Dt:13.12.2023

| Sl.No. | Name of the Grant | No.of works |
|---|---|---|
| 1 | 15th Finance Commission Grant | 05 |
| 2 | General Funds for the year 2023-24 | 06 |
| 3 | NPI Phase-I Grant | 01 |

Contact: Municipal Assistant Engineer, Rayachoty Municipality

Further details can be seen www.apeprocurement.gov.in

Bid document download start date & time 13/12/2023 @10.00 AM

Bid document download end date & time 29/12/2023 @4.00 PM

Bid submission closing date & time 29/12/2023 @4.30 PM

COMMISSIONER
RAYACHOTY MUNICIPALITY

# ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా -ప్రతి గడప లోని సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. బుధవారం పుల్లారెడ్డి పల్లె గ్రామ పంచా యతీలోని , గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొన్నారు. . ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా పలు వీధుల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని సంబంధితఅధికారులకుపరిష్కరించాలని సూచిం చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వ మని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు తోడుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న చేయాత, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా వంటి మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలుపుతాయని తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధారాబోయే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీలు, అంకన్న గారి గురువు రెడ్డి మండల ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయ భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు నిర్మలా నారా యణ, ఎంపీటీసీ, లిట్ క్యాప్ డైరెక్టర్ సగిలి సుదర్శనం కొత్తకోట సహకార సంఘ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి జె ఎస్ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి స ర్పంచ్ , వెంబడి ఓబులమ్మ వైసిపి నాయకులు పులి వీరారెడ్డిరాంబాబు నారాయణరెడ్డి బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నెంబర్ జెట్టిపోయిన సింగరయ్య వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబి,మండలఅధికారులు డ్వాక్రా మహిళలు సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, గృహ సారదులు, సచివాలయ బూత్ కన్వీనర్ పాల్గొన్నారు.



## అరాచక పాలనకు ఓటు తోనే బుద్ధి చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైసీపీ అరాచక పాలనకు ఓటు తోనే బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 32వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 40వవార్డు బుర్రసాదుమఠం ప్రాంతాల నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలయొుక్కముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరి ంచారు. రాబోయే ఎన్నికలలో సైకిల్‌గుర్తుకుఓటేసి చంద్రబా బుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యదర్శి బచ్చల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడపపార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చౌడం వెంకట కొండయ్య, మాజీ కౌన్సిలర్ బొగా వీరయ్య, వద్ది బాలుడు,సోమాబాలయ్య, అంజనమ్మ, వెంకట సుబ్బమ్మ,వెంకటలక్షుమ్మ, సుబ్బలక్ష్మి, జయల షుమ్మా, కుళాయమ్మ, రమణారెడ్డి, స్వాతిలక్ష్మి శ్రీరాములు రామచళ్ళ శ్రీనివాసులరెడ్డి, బి.బాబు, నరసింహులు, వద్దిపెద్ద పుల్లయ్య, సోమా సుబ్బారాయుడు, మదార్, వద్ది లక్ష్మీనారాయణ, సోమాసుబ్బారాయుడు, వద్ది భాస్కర్, తేళ్ల ఆనంద్ సోమా తిరుమలనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- స్వప్రయోజనాలకై వైకాపా,టిడిపి ఆరాటం - నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీలో వైకాపా ప్రభుత్వం అప్పులతో నెట్టుకొచ్చే దయనీయ పరిస్థితికి చేరుకుందని,రామసముద్రం పర్యటనలో మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాద్యులు రెడ్డి సాహెబ్ అన్నారు.బుధవారం ఆయన మదన పల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం గంపనపల్లిలో పర్యటిం చారు. నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడం కోసం గంపనపల్లిలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేక మయ్యారు.ఈ సందర్బంగా రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ వైసీపీ పాలన అప్పు చేసి పప్పు కూడు అన్న చందంగా మారిందని ఆరో పించారు. పరిశ్రమలు, ఉద్యోగాలు, వ్యవసాయం, ఉత్పత్తి తదితర రంగాలను అభివృద్ధి చేయకుండా కేవలం అప్పులు చేస్తూ పాలన సాగిస్తున్నా రన్నారు.ప్రతిపక్ష టిడిపి కూడా ప్రజల బాగోగులు పట్టించు కోకుండా స్వప్రయోజనాలనే చూసుకుం టున్నారని విమర్శించారు.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చు తుందని కావున ఆలోచించాలని ప్రజలను కోరారు.అలాగే రెడ్డి సాహెబ్ సమక్షంలో పలువురు పార్టీ లో చేరడం జరిగింది. ఇందులో బి.బాబు, పి.మర్రినంజే గౌడ, బి.రామాంజులు, పి.మంజు నాథ,బి.వెంకట రమణ,బి.వెంకట రెడ్డి,కర్ణ,రవి, విజయ్ తో పలువురిని పార్టీలోకి రెడ్డి సాహెబ్ సాదరంగాఆహ్వానించారు.కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులుమహబూబ్ పీర్,మహమ్మద్ రఫీ,డాక్టర్ ఎస్.కె.బాషాతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమ్మెకు బత్యాల సంఘీభావం

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు బుధవారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ బత్యాల చంగల్ రాయుడు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారికి న్యాయ పరంగా పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ. 26000 లు, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలని ఐ.సి.డి. యస్ కు బడ్జెట్ పెంచాలి. ప్రీ స్కూల్ను బలోపేతం చేయాలని హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలి.ప్రమోషన్ వయస్సు 50 సం?లకి పెంచాలని సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా ఇవ్వాలి. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి.గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలని లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎస్ఆర్ఎసు రద్దు చేయాలని 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయి బిల్లుల్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లివారు చేయని పక్షంలో 2024లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తప్పనిసరిగా మీరు అడుగుతున్న డిమాండ్లను ఒకటి రెండు తప్ప మిగతావన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం...



**పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్ర మత్తంగాఉండాలని సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు. డెంగ్యూ జ్వరం ప్రబలుతున్న నేపథ్యంలో ఇంటింటా దోమల లార్వా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉండకుండా చూడాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, ప్రజలకు వివరించారు. ఏఎన్ఎం మల్లీశ్వరి, ఎమ్ ఎల్ హెచ్ పీ మమత, ఆశా కార్యకర్త నాగరత్న, సూపర్వైజర్ రెడ్డప్ప వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టైక్వాండో పోటీలో హెూలీ రోసరీ విద్యార్థి ప్రతిభ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఉత్తరాఖండ్‌రాష్ట్రంలోని డెహ్రా డూన్ లో ఈనెల ఒకటి నుండి మూడవ తేదీ వరకు జరిగిన సైక్లో పోటీలలో హెూలీ రోసరీ ఇంగ్లీష్‌మీడియంస్కూల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ చాటారు. షేక్ మహమ్మద్ అబూబక్కర్ అనే విద్యార్థి పోటీలో పాల్గొని కాంస్య పథకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సగిలి జైపాల్ వ్యాయామ ఉపాధ్యాయుడు వై గోవర్ధన్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇలాంటి పథకాలు ఎన్నో సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## అరటిలో సిగతోక ఆకుమచ్చ తెగులు నివారణ



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంనికొమ్మనూతల యూనిట్ పరిధిలోనిమురారిచింతల గ్రామం లో యూనిట్ ఇన్చార్జి యామిని లత మాట్లాడుతూఅరటి లో వచ్చే సిగకొక, ఆకుమచ్చ తెగుళ్ల నివారణ కోసం ముందు జాగ్రత్త గా సూడోమోనస్, ట్రైకొడర్మా విరిడి, స్ప్రే కానీ డ్రిప్పుకు గాని వాడు విధానం 200 లీటర్ డ్రమ్ములో రెండు కేజీల సూడోమోనాస్ రెండు కేజీల నల్ల బెల్లం వేసి రెండు రోజులు మురగబెట్టి స్ప్రే కానీ డ్రిప్పుకు కానీ ట్రైకోడెర్మా 200 లీటర్లు నీటిలో రెండు కేజీల ట్రైకోడెర్మా కలిపి రెండు రోజుల తర్వాత స్ప్రే కానీ డ్రిప్పుకు కానీ ట్రైకోడెర్మా ఒకసారి సుడోమోనాస్ ఒకసారి మార్చి మార్చి చేయాలి ఇలా చేసినచో సికటొక ఆకు మచ్చ తెగులు నివారిణిస్తుందని ఆమె తెలియజేశారు. అలాగే లిక్విడ్ లను రైతులకు పంపిణి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ యామినిలత బెస్ట్ ఫార్మర్ నారాయణరెడ్డి రైతులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఆర్టీవో

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపో నందు ఉద్యోగ రీత్యా కండక్టర్లు, డ్రైవర్లు సంస్థకు ఎక్కువ ఆదాయం తెచ్చిన వారికి, ఎక్కువ డీజిల్ ఆదా చేసిన వారికి ఆర్టీవో చేతుల మీదుగా డిపో ఆవరణము నందు బుధవారం ప్రశంస పత్రములను అందజేశారు. ఈ కార్యక్రమం నందు డిపో మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్, డ్రైవర్లు వై వి రెడ్డి, ఈహెచ్ సాహెబ్, కండక్టర్ జి, వి, వెంకటేశ్వర్లు, బీసీఎల్ దేవి, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కమలాపురం రైతులపై కరుణ లేదా...?



**– కమలాపురం ప్రజా సేవకుడు సాయినాథ్ శర్మ ఆవేదన**

**– ఈనెల 20వ తేదీన చెన్నూరులో రైతులతో రైతు కూలీలతో నిరసన ప్రదర్శన..**

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గ రైతాంగం పట్ల అటు పాలకులు ఇటు నాయకులు కరుణ చూపకపోవడం చాలా దయనీయమని కమలాపురం నియోజకవర్గ ప్రజాసేవకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. కమలాపురంలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాలలో కరువు పరిస్థితులు విలయతాండవం చేస్తున్న ఎవరికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులు కనీసం ఆ పెట్టుబడికి వడ్డీ కూడా రాక కొట్టుమిట్టాడుతున్నప్పటికీ రైతు పరిస్థితుల గురించి ప్రశ్నించే నాథుడు లేకపోవడంతో నియోజకవర్గ రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కడప జిల్లాలోనే గతంలో మరో కోస్తా ప్రాంతంగా వెలిగిన చెన్నూరు మండలం ప్రస్తుతం కరువు రక్కసి కోరల్లో చిక్కు కొందన్నారు. చెన్నూరు మండల రైతాంగానికి ప్రధాన జలా ధారమైన కేసీ కెనాల్ కు వీటిని సక్రమంగా వదలకపోవడంతో గత రెండు మూడు సంవత్సరాలుగా పంటలు సాగు చేయలేక కేసీ కెనాల్ ఆయకట్టు బీడుగా మారిందన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా కేసీ కెనాల్ కింద ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సంబంధిత అధికారులు సూచిస్తూ అక్టోబర్ 12 వ తారీఖున నీటిని విడుదల చేయడంతో ఆ నీటిని నమ్ముకున్న కొందరు రైతాంగం అక్కడక్కడ పంటలు సాగు అయితే డిసెంబర్ 15వ తారీఖున కేసీ కెనాల్ కు నీటిని నిలిపివేస్తామని ముందస్తు ప్రకటనలు సంబంధిత అధికారులు చేయ డంరైతులను నట్టేట ముంచినట్టు కాదా అని ఆయన ప్రశ్నించారు.. ఏ భూముల్లో అయినా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నా కనీసం నాలుగు నెలలైనా నీటి సరఫరా ఉండాలని ఆ మాత్రం ఇంకిత జ్ఞానం లేకుండా కేవలం రెండు నెలలు మాత్రమే నీటిని సరఫరా చేసి తూతూ మంత్రంగా అధికారులు చేతులు దులుపు కోవడం చూస్తుంటే రైతుల సంక్షేమం పట్ల అధికారులకు నాయకులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతోందన్నారు. అలాగే మండలానికి ప్రధాన జలా ధారమైన కొండపేట చెరువుకు మీరు కూడా 25శాతం కంటే ఎక్కువ రాలేదని దీనివల్ల చెరువు ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు ఎండిపోవ డంతో పాటు బోర్లలో ఫిల్టర్లలో కూడా నీటిమట్టం ఆశించిన స్థాయిలో పెరగలేదన్నారు. రైతాంగం పరిస్థితి పంటలు లేక ఇబ్బందులు పడుతుండగా రైతుల ను నమ్ముకున్నటువంటి రైతు కూలీల పరిస్థితి కూడా చాలా దారుణంగా తయారైందన్నారు . కెసి కెనాల్ కు నీటిని ఫిబ్రవరి చివరి వరకు సరఫరా చేయాలన్నారు కేసీ కెనాల్ కింద భూములు బీడుగా పెట్టిన రైతులకు ప్రత్యేక పరిహార ప్యాకేజీ ఇవ్వాలన్నారు అలాగే రైతు కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసారు. చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూతపడిన కారణంగా నష్టపోయిన ఫ్యాక్టరీ ఉద్యోగులకు తగిన పరిహారం తగిన సమయంలో అందించలేక పోవడంతో ఫ్యాక్టరీ లో పని చేసిన ఉద్యోగులు కూడాతీవ్రఇబ్బందులు పడుతున్నార న్నారు.రైతుల మీద ఒత్తిడి తెచ్చి బలవం తంగా ఒప్పిం చుకొని పరిహార ప్యాకేజీకి ఒప్పించార న్నారు. షుగర్ ఫ్యాక్టరీలో పని చేసిన దినసరి వేతన ఉద్యోగులకు 20 సంవత్సరాల 30 సంవత్సరాలు పనిచేసిన వారికి కేవలం ఇరవై వేల రూపాయల మొత్తంతో సరిపెట్టడంతో దినసరి కూలీల పరిస్థితి సైతం ఆగమ్య గోచరంగా మారిందన్నారు. అంతేగాక కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే ఫ్యాక్టరీ స్క్రాప్‌ను సైతం కేవలం తొమ్మిది కోట్ల రూపాయలకు వేలం వేయడంతో ప్రజాధనం భారీగా దుర్వినియోగ మయిందని దుయ్యబట్టారు. షుగర్ ఫ్యాక్టరీ నిర్మాణం చేసిన 227 ఎకరాలను అక్కడ పనిచేసిన దినసరి వేతన ఉద్యోగులకు వ్యవసాయసాగు కోసం పట్టాలివ్వాలని కోరారు అలా కాకుంటే పారిశ్రామిక సెజ్ గా ఏర్పాటు చేస్తే అక్కడ ఏర్పాటు చేసే పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న దినసరి వేతన ఉద్యోగులకుకానీ వారి వారసులకు గానిఉపాధి అవకాశం కల్పిం చాలన్నారు.ఈ పరిస్థితుల నేపథ్యం లోఒకవైపు కరువు మన వైపు అధికారుల నాయకుల నిర్లక్ష్యం తోరైతులకు తీరని అన్యాయం జరిగి ఇబ్బందులు పడుతున్న చెన్నూరు మండలాన్ని కరువు మం డలంగా ప్రకటించాలని కోరుతూ తాము 20వ తేదీన రైతులతో రైతు కూలీలతో కలసి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి రైతాంగం సంపూర్ణ మద్దతు ప్రకటిం చాలని రైతులు రైతు కూలీలు భారీగాహాజరుకావాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలోకమలాపురంనియోజక వర్గరైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్దన్ రెడ్డి చెన్నూరు మండలంరైతు నాయకుడుజనార్దన్‌రెడ్డి నియోజకవర్గయువనాయకుడుఅమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు..

# పార్టీని నమ్ము కున్న వారి పట్ల అధిష్టానం దృష్టి పెట్టాలి

**కార్యకర్తలుకు కూడా ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలి – న్యాయ వాది గద్దె చంద్రశేఖర్ రావు..**

**కడప మేజర్ న్యూస్ :**
ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీ లో తెలుగు దేశం పార్టి కార్యకర్తగా ఉన్న వారికి కూడా తెలుగు దేశం పార్టి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంలో అధిష్టానం దృష్టి పెట్టాలని, జిల్లా కో న్యాయ వాదికి టిక్కెట్ ఇవ్వడంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు దృష్టి కేంద్రీకరించాలని ,న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు తన అభిప్రాయం ను వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన పాత్రికేయులు తో మాట్లాడుతూ అధిష్టానం పార్టీ లో ఉన్న సామాన్య కార్యకర్త కు కూడా ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడంలో ప్రతేక చొరవ చూపాలని పేర్కొన్నారు. తాను కడప ఉమ్మడి జిల్లా అయినా రైల్వే కోడూరు రిజర్వేషన్ నియోజకవర్గంలో తాను పార్టీ తరపున టిక్కెట్ కోసం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ,లోకేష్ బాబు ను ,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ను త్వరలో కలిసి తన అభిప్రాయం ను తెలయ చేయ నున్న నట్లు తెలిపారు.. జిల్లా లో న్యాయవాదులు ఎవరైనా పార్టీ తరుపున పోటీ చేయదలచుకుంటే పార్టీ టిక్కెట్ ఇస్తామని ఈ ఏడాది ఫిభవరి మాసంలో మంగళగిరిలో ని పార్టీ ఆఫీసు లోజరిగిన రాష్ట్ర స్థాయి న్యాయ వాదుల ఆత్మీయ సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జిల్లా కో న్యాయ వాదికి పార్టీ టిక్కెట్ ఇస్తామని హామీ ఇచ్చారని ,న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. అందులో భాగంగా నే తాను రైల్వే కోడూరు టిడిపి ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశిస్తున్నట్లు తన అభిప్రాయం ను వెల్లడించారు. అధిష్టానం ఆదేశిస్తే తాను పోటీ చేస్తానని చెప్పారు. తాను 1991 సంవత్సరం నుంచి తెలుగు దేశం పార్టి అభిమానిగా, కార్యకర్తగా ,తనతో పాటు తన అన్నదమ్ము ల కుటుంబం కూడా పార్టీ నే నమ్ముకుని నేటికీ టిడిపి పచ్చని జెండాను తను ఇంటి పై ఎగురు తుందని తెలిపారు. తాను కడపజిల్లా కు చెందిన వాడినని , మా తాత కాలం లో పుల్లంపేట మండలం లోని దొండలవారి పల్లె గ్రామంలో జీవనం సాగించేవారని చెప్పారు. మా జేజి అబ్బా వృత్తి రీత్యా రైల్వే లో ఒంటి మిట్ట మండలంలో పనిచేయడం కారణంగా చెర్లోపల్లె లో స్థిర నివాసం ఏర్పచుకోవడం జరిగిందని గద్దె చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. తాను డిగ్రీ ఓ వైపు చదువుతూనే ఈనాడు తెలుగు దినపత్రిక లో తొలుత వల్లూరు మండలంలో జర్నలిస్ట్ వృత్తిలో చేరి నట్లు తెలిపారు. ఆ తర్వాత మరిన్నీ చక్కటి వార్తలు రాయడం వలన జిల్లా కేంద్రం లో పని తచేయాలని పత్రిక యాజమాన్యం పిలిపించు కుంది. ఆ తర్వాత న్యాయ వాది వృత్తిని ఓ వైపు అభ్యసించుతూ జర్నలిస్ట్ గా పనిచేసే వారు. అలా సుదీర్ఘంగా వివిధ పత్రికల్లో పనిచేసశారు. అలా న్యాయ విద్య పూర్తి చేసుకుని జూనియర్ న్యాయ వాది తన వృత్తి లో కొన సాగుతున్నారు. ఈ ఏడాది టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు జిల్లా కు యువ గళం పాదయాత్ర లో భాగంగా న్యాయ వాదులతో సమవేశమై నప్పుడు ఓ న్యాయ వాది తమకు కూడా జిల్లా లో ఓ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని బాబు ను కోరగా, పోటీ చేస్తారంటే జిల్లా కు ఓ న్యాయవాదికి పార్టీ టిక్కెట్ ఇస్తామని చెప్పి నట్లు గద్దె తెలిపారు. న్యాయ



వాదిగా కొనసాగుతూ ,బసి రెడ్డి న్యాయ కళాశాలలో సోషియాలజీ సబ్జెక్టు లో అసోసియేషిట్ ప్రొపెసర్ గా కొంత కాలం పని చేశారు. అలాగే 2011 సంవత్సరం నుంచి మెప్మా( పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ లో జిల్లా రీసోర్సు పర్సన్ గా, నేటి కి డ్వాక్రా మహిళలకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. అలాగే సచివాలయం ఉద్యోగుల కు కూడా వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనే అంశాలపై విషయ పరిజ్ఞానం ను పొందినారు. ప్రజలకు మెరుగైన సేవలుచేయడానికితాను రాజకీయంను వేదిక గా ఎంచుకుని తెలుగు దేశం టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న ట్లు తెలిపారు. అధిష్టానం టిక్కెట్ ఇచ్చి పోటి చేయమని ఆదేశిస్తే తాను ఓ సామాన్య కార్యకర్తగా ఎమ్మెల్యే గా పోటీ చేస్తానని చెప్పారు.

# కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు....

**డిఎంహెచ్వో కొండయ్య..**



ఆసుపత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె సిహెచ్సిని బుధవారం డీఎంహెచ్వో కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కొనసాగుతున్న వైద్య సేవలు బాగున్నాయని ఈ సేవలు మరింత విస్తృతం చేయాలని డిసిహెచ్ఓడేవిడ్‌సుకుమార్‌మెడికల్‌ఆఫీసర్ వెంకట్రామయ్యకు సూచించారు. ఆసుపత్రిలోని రికార్డులు, రోగులు, బాలింతల వార్డులు, పారిశుద్ధ్యం,నీటి సౌకర్యం, విద్యుత్తు పలు సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తి చెంది ఆక్సిజన్ ప్లాంట్ పనిచేయకపోవడం పై ఆరా తీశారు. వెంటనే జిల్లా ఆక్సిజన్ ప్లాంట్ ఇంజనీర్‌తో మాట్లాడి మరమ్మతులకు సహకరిస్తామన్నారు.నూతన ఆసుపత్రి భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగాత్వరలోపోస్టుమార్టంనిర్వహణ,ఆస్పత్రి ఆవరణం ఆహ్లాదకరంగాఉండిఆసుపత్రిదశదిశమార్చాలనిమెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యకుసూచించారు.వారివెంటడాక్టర్లు తేజస్వి, విక్రాంత్ రెడ్డి, హెడ్నర్స్ గ్లోరీ, ఐసిటిసి చంద్ర మోహన్, బాలాజీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి గ్రామ సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమము బుధవారం ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆదేశానుసారము అక్కడికి విచ్చేసిన గ్రామ ప్రజలతో జగనన్న ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి అభివృద్ధి గురించి వివరించడం జరిగినది అనంతరము మూడు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు ఎస్,శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు పార్టీ ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, యాదవ్, సర్పంచ్ రమణారెడ్డి, కన్వీనర్లు ఫక్రుద్దీన్, వెంకటరమణ, బంకచిన్నాయి పల్లె రాజేష్, పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో వైసిపిని తిరిగి గెలిపించుకోవాలి

**పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు**

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జగన్ చేసిన మేలు ప్రజలకు తెలిపి రానున్నసార్వత్రికఎన్నికలలోవైసీపీ గెలుపుకు నాయకులు కృషి చేయాలని వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానికమున్సిపల్‌పరిధిలోని21వవార్డులో మళ్లీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వైసీపీ తరపునచేస్తున్నసంక్షేమం,అభివృద్ధిగురించివివరించారు. మున్సిపల్ ఛైర్ పర్సన్‌భీముమిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, వార్డ్ ఇంచార్జ్ హిదాయత్, నాయకులు నాగరాజు, నరసింహులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారంజక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

### – మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మరోసారి ఏపీ ప్రజలకు కావాలని మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని 26వ వార్డు నందు ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్ భాషా హాజరై స్థానిక సచివాలయం నందు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.అనంతరం సొసైటీ కాలనీ రామాలయం వద్ద వైయస్సార్సిపి పార్టీ జెండానుఘనంగాఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలంటే ,అభివృద్ధి పనులు పూర్తి చేయాలంటే జగన్‌కావాల న్నారు.ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మారాలంటే జగనే సియం కావాలని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో వార్డ్ ఇంచార్జ్‌ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయలకన్వీనర్ అనంత మునిశేఖర్, సదాశివరెడ్డి,కౌన్సిలర్లురామిశెట్టిశివయ్య,ఎం.వి. రమణ,శ్రీనివాసులు,బీఏఖాజా,సుగుణఆంజ నేయులు, రేణుకమ్మ,కో–అప్షన్‌సభ్యురాలు బి. శారదా రెడ్డి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి కష్టాలు తీర్చండి : ఎర్రగుడిపాడు ప్రజలు...



**కమలాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో రైల్వే డబ్లింగ్ లైన్ వలన అండర్ బ్రిడ్జిని రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు, రైల్వే గేట్ అటు సైడ్ ఉన్నవారు ఇటు సైడు ఉన్నవారు రాకపోకలు సాగించాలి, కానీ ఈ రైల్వే బ్రిడ్జి కింద ఊటలు ఎక్కువ కావడంతో నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ దారి గుండా నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, భారతి సిమెంట్ కు, థర్మల్ కు వెళ్లే కార్మికులు, వ్యాపారులు ఎర్రగుడిపాడులో ఉన్న అండర్ బ్రిడ్జి కింద నుండి వెళ్లాలి, దాదాపు రెండు మీటర్ల లోతులో నీళ్లు నిలబడడంతో ఈ దారి గుండా వెళ్లాలంటే విద్యార్థులు, ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగులు, ప్రజలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు వచ్చినప్పుడు నీళ్లు ఎక్కువగా నిలబడినప్పుడు. విష పురుగులు కూడాఈనీటిలోసంచరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలం వచ్చినప్పుడు ఈ దారిలో ప్రయాణం చేయడం చాలా కష్టం. రైల్వే అధికారులు ఇక్కడ నీళ్లు నిలబడకుండా సంపగుండా నీటిని మోటార్ల ద్వారా బయటికి పంపడం జరుగుతుంది, కానీ వారు సక్రమంగా పైపులు గుండా పేరుకుపోయిన మట్టిని తొలగించకపోవడంతో నీరు ఎక్కువ నిలబడుతుందని త్వరగా పైపులు గుండ పేరుకుపోయిన మట్టిని తొలగించి ఇక్కడ నీరు నిలబడకుండా కృషి చేయాలని అధికారులను స్థానికప్రజలు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధులు అండర్ బ్రిడ్జి కింద ఫుట్ పాత్సు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఫుట్ పాత్ ను ఏర్పాటు చేస్తామని బ్రిడ్జి నిర్మించేటప్పుడు మాట ఇచ్చి ఇప్పుడు ఫుట్ పాత్ నిర్మించకపోవడంతో ఇలా జరుగుతుందని ప్రజల ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించకుంటే రైతులు ఎస్సీ బీసీ కాలనీ ప్రజలు తీవ్ర ఆందోళన చేసేందుకు వెనకాడమన్నారు..



# రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లి 2లో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడానికి రైతు భరోసా కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. కియోస్కీ యంత్రం ద్వారా రైతులు తమకు అవసరం అయినటువంటి మందులు స్వతహాగా బుక్ చేసుకునే అవకాశంకల్పించారన్నారు. రైతులకు అవసరమైన పనిముట్లు, రోటావేటర్, విత్తుయంత్రం, మడకల యంత్రం రైతులకుసబ్సిడీ ధరలో అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కుంచి జయచంద్ర కుమార్, సింగిల్ విండో చైర్మన్ గౌరీ శంకర్ రెడ్డి, ఏఓ, జేఈ, సచివాలయ సిబ్బ ంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యేపెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సోంపల్లి1లో జరిగిన వై నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఏ గడపకు వెళ్లిన ప్రభుత్వ పథకాలు వెల్లి విరిసాయని ప్రజలు మరో మారు వైకాపా ప్రభుత్వంలో పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డు ను ప్రారంభించారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సాయి లీల, వైసిపి మండల కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులను చిన్నచూపు చూడకూడదు

### ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం – ఎంఈఓ భాస్కర్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వికలాంగులను ఎవరూ కూడా చిన్న చూపు చూడరాదని మండల విద్యాశాఖ అధికారి ఎస్ భాస్కర్ పేర్కొన్నారు . బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు తెలుగు గంగ బంగ్లా ఆవరణములో గల భవిత పాఠశాల యందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమునికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ దివ్యాంగలను, పిల్లలను, చిన్న చూపు చూదకుడదు. వీరు కూడ అన్ని రంగాలలో రాణించగలరని, తల్లిదండ్రులకు తెలియజేసారు. వీరికి గల అవకాశాలకు, రాయితీలను, భవితపాఠశాల గురించి తెలియచేశారు. దివ్యాంగ పిల్లలు ఈ ప్రత్యేక పాఠశాలకు వచ్చి విద్యతోపాటుమానసికప్రవర్తనలో మార్పు, ఫిజియోథెరపిమొదలకు ప్రత్యేక శిక్షణలను పొందాలని దివ్యాంగ పిల్లలకు తెలిపారు. కడపలలో నిర్వహించిన దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీల యందు గెలుపొందినవారికిబహుమ తులుఅంద జేస్తారు. అనంతరం డాక్టర్ ఫిజి యోథెర పిస్ట్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ రవాణా రాయితీలు, రిజర్వేషన్ గురించి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఐ ఈ ఆర్ టిలు, వీరాస్వామి, విజయస్పెషల్ ఎడ్యుకేటర్స్ విజయకాంతి, విజయకుమారి,రాజ్నాయక్. ఆయలు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బహుమతులకు సహకరించిన చాపాడు ఎంపీడీవో శ్రీధర్ నాయుడు మనుమడు పండు యువాన్ కుభవిత పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.



బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ భాస్కర్

# ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లో కమర్షియల్ క్లర్కను నియమించాలని ధర్నా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లో కమర్షియల్ క్లర్కను నియమించాలని కోరుతూ బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లో కమర్షియల్ క్లర్కను నియమించాలని గతంలో పై అధికారులకు వినతిపత్రంఅందజేసినాప్రయోజనంలేదన్నారు.తాము మళ్లీ వ్యయప్రయాసలకు ఓర్చి యర్రగుంట్ల కు వెళ్లి బుకింగ్ చేసుకోలేమన్నారు. గతంలో స్టేషన్ మాస్టరే టికెట్ ఇవ్వడం చేసేవారని, కానీ ప్రస్తుతం కుదరడం లేదని, టికెట్ దొరకనిపక్షంలోతాము వెనుదిరిగి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగాషమీర్‌బాషామాట్లాడుతూప్రజలుకమర్షియల్‌క్లర్క్‌లేక ఇబ్బంది పడుతున్న మాటవాస్తవమేనని, రైళ్ళ సంఖ్య పెరగడంతో స్టేషను మాస్టర్ కు భారమేనని, విషయాన్నిఉన్నతాధికారులదృష్టికితీసుకొని వెల్తామని ఆయన హామీ ఇచ్చారు.

# హజ్ యాత్రికులపై ఎక్కువ ఆర్థిక భారం పడకుండా చూడండి

### కేంద్ర క్యాబినెట్ మంత్రికి ఎంపీ లేఖ అందజేత



**పులివెందుల మేజర్ న్యూస్ :** పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి , పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం న్యూ ఢిల్లీ లో శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ జీ, కేంద్ర కేబినెట్ మంత్రి, మహిళా మరియు శిశు అభివృద్ధి %a% మైనారిటీ వ్యవహారాలు ని కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని హజ్ యాత్రికుల కోసం విజయవాడను ఎంబార్కేషన్ పాయింట్ గా చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో ముస్లిం జనాభా నివసిస్తున్నదని, హజ్ యాత్రికుల పై ఎక్కువ ఆర్థిక భారం పడకుండా, వారు తక్కువ చార్జీలతో విజయవాడ నుండి హజ్ యాత్ర కు వెళ్లేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఇచ్చిన లెటర్ ను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు చేసే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారు.

# బీటీ డిగ్రీ కళాశాలలో ముగిసిన క్రీడా పోటీలు

### – ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద రెడ్డి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆటలపోటీలుబుధవారం ముగిసాయి.ఇందులో భాగంగా జరిగిన కబడ్డీ, టెన్నికాయిట్,వాలీబాల్,క్రికెట్ మరియు వంద మీటర్లు,200 మీటర్లు పరుగు పందెం,మ్యూజికల్ చైర్స్,షాట్ పుట్ తదితర పోటీలు నిర్వహిం చారు.ఈ క్రీడలలో కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. మూడురోజులపాటుకళాశాలలో చక్కని క్రీడా వాతావరణంలో వినోదంపొందారు.కళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి ఆటల పోటీలను ప్రారంభించి విద్యార్థులకుతమ అమూల్యమైన సందేశంతో ఉత్సాహపరిచారు. విద్యార్థులకు జనవరి26న జరిగే గణతంత్ర దినోత్సవం రోజున బహుమ తులను ప్రధానం చేస్తారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌డిశ్రీనివాసులు,ఐక్యూయేసికోఆర్డినేటర్‌డాక్టర్ జి శ్రీదేవి,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సి.ఎస్ శైలజ ,వెబ్ సైట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఇతర అధ్యాపక,అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# ముంపు గ్రామాలలో పాదయాత్ర నిర్వహించిన భూపేష్ రెడ్డి



**కొండాపురం మేజర్‌న్యూస్ :** గండికోట రిజర్వాయర్ పరిధిలో కొండాపురం ముంపుకు గురైన అన్ని గ్రామాలసమస్యలను 2024 సంవత్సరంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు నెలలు లోగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దేవగుడి భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని యర్రగుడి గ్రామం నుంచి కొండాపురం వరకు ముంపు వాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున పాదయాత్రనుచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ అంతపురంకు రావాల్సిన రూ. 10లక్షలపరిహారంతోపాటు మిగత గ్రామాలకు రావాల్సిన రూ.3.25 లక్షల పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్. ఆర్. సెంటర్లలో కనీస మౌళిక వసతులు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయ న్నారు, పూర్తి స్థాయిలో నిర్వాసితులకు నష్టపరిహా రాన్ని చెల్లించకుండా అరకుర నష్టపరిహారాలను నిర్వాసితులకు చెల్లించి, గండికోట నిర్వాసితులను అనేక ఇబ్బం దులకు గురి చేశారని భూపేష్ రెడ్డి పేర్కొన్నారు, తమ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో ముంపు వాసులనసమస్యలనుపరిష్కరిస్తామన్నారు. టిడిపి కడప పార్లమెంటు అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మండలఉపాధ్యక్షుడుబుక్కన్న గారి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గఆర్గనైజింగ్ సెక్రటరీ రాంప్రసాద్‌రెడ్డి, బీసీసెల్ నియోజకవర్గ అధ్య క్షుడు విష్ణుప్రసాద్, క్లస్టర్‌ఇంచార్జ్‌గోరిశెట్టి బాబు , అం కి రెడ్డి,నియోజకవర్గమహిళాఅధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల అధ్యక్షురాలుపద్మజ,కార్యకర్తలు పాల్గొన్నారు



# నూతన రామాలయ దేవస్థానానికి భూమి పూజను నిర్వహించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లో ఉర్లగట్టుపోడు పంచాయతీ వైయస్సార్ నగర్ నందు నూతన రామాలయ నిర్మాణానికి ,వైయస్ ఆర్ కాలనీ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు విచ్చేసిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులును మేళా తాళాలతో ఆహ్వానించారు . అనంతరం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపామండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, సర్పంచ్ గోపి, బాబు, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# ముగిసిన 14 ఏళ్ల లోపు అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్

– బాలుర,బాలికల విభాగాల్లో విజేతగా నిలిచిన వైఎస్సార్ కడప జిల్లా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం స్థానిక బీటి కళాశాల హాకి గ్రౌండ్‌నందుజరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 14 ఏళ్లలోపు అంతర్ జిల్లాల బాయ్స్ అండ్ గర్ల్స్ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ పోటీలు మరియు స్టేట్ టీమ్ సెలక్షన్స్ ఘనంగా ముగిశాయి.3 రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 530 మంది హాకీ క్రీడాకారులు 16 జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో స్టేట్ టీంకు వైఎస్సార్ కడప జిల్లా విన్నర్స్ గా మరియు వైయస్సార్ కడప జిల్లా గర్ల్స్ విజేతలుగా నిలిచారు.ఇక్కడ ఎంపిక చేసిన స్టేట్ టీమ్ జాతీయ స్థాయిలో ఈనెల 27 నుండి పంజాబ్ రాష్ట్రం గ్వాలియరులో జరిగే పోటీలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించను న్నారు.కాగా ఈ 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ పోటీలలో బాలుర విభాగంలో వైయస్సార్ కడప జిల్లా విజేతగా నిలిచింది.అలాగే రన్నర్స్ చిత్తూరు జిల్లా,మూడవ స్థానంలో విశాఖ పట్నం,నాలుగవ స్థానంలో ప్రకాశం జిల్లాలు నిలిచాయి.అదేవిధంగా బాలికల విభాగంలో వైయస్సార్ కడప జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించి విజేతగా నిలిచింది.రన్నర్స్ విశాఖపట్నం జిల్లా,అనంతపురం జిల్లా మూడవ స్థానంలో నిలవగా,గోదావరిజిల్లా నాలుగవ స్థానంలో నిలచింది.ఈ ముగింపు వేడుకల్లో విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,స్థానిక వైఎస్సార్ సీపీ యువనాయకులు సాయి శేఖర్ రెడ్డి,ఎస్.జి.ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వసంత,ఆర్గనైజర్ టి.వి.ప్రసాద్,వివిధ జిల్లాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ కు అరుదైన గౌరవం

– జే.ఎన్.టి.యుఏ బెస్ట్ ప్రిన్సిపాల్ – 2023 అవార్డు కైవసం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ కు జె.ఎన్.టి.యు అనంతపూర్ యూనివర్సిటీ బెస్ట్ ప్రిన్సిపాల్ – 2023 అవార్డును అందుకున్నారు.బుధవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీకల్ యూనివర్సిటీ అనంతపూర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగా జనార్ధన్ చేతుల మీదుగా ఈ అవార్డును అనంతపురంలోని యూని వర్సిటీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం అందుకున్నారు.కళాశాలకు ఎన్.బి.ఏ,నాక్ ఏం,పరిశోధనలు,రీసెర్చ్ ఫండింగ్,విద్యార్థుల ప్రతిభ,విద్యా ప్రమాణాలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని,వారు చేసిన ప్రతిభను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు,డాక్టర్ సి.యువరాజ్ ను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# అంగన్వాడీల సమస్యలను గాలికొదిలేసిన వైకాపా సర్కార్

– మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు,సహాయకుల సమస్యలు వైకాపా ప్రభుత్వానికి పట్టవా అని మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా సూటిగా ప్రశ్నించారు.తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెరెండో రోజుకు చేరుకుంది. రెండవ రోజైన బుధవారం ఈ సమ్మెకు తెదేపా నాయకులు షాజహాన్ బాషా సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు దిగితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో వారి బ్రతు కులు దుర్భరంగా మారాయన్నారు. వారికి గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం నెలకు రూ. 15 వేలు నుండి రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను మూసివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం పన్నుతోందన్నారు. అంగన్వాడీల సమ్మెకు తెలుగు దేశం పార్టీ మద్దతునిస్తోంద న్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే,చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసానిచ్చారు.ఈ సమ్మెలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళు మధుర వాణి,గంగాదేవీ, విజయ, భాగ్యమ్మ, సుజనా, గీతా,లక్ష్మీదేవీ అంగన్వాడీ కార్యకర్తలు ,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఇంద్రధనస్సు టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

**కె.వి.పల్లి మేజర్ న్యూస్ :** కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొరకాయలపేట, వగళ్ల గ్రామాల్లో నిర్వహించిన మిషన్ ఇంద్రధనస్సు వ్యాక్సినేషన్ సెషన్స్ ను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్‌ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వ్యాక్సిన్ నిల్వను, సెషన్ నిర్వహణకు అవసరమైన ఇతర సామాగ్రిని, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ అర్హులైన పిల్లలందరికీ తప్ప నిసరిగా టీకాలు అందజేయాలని, కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి పొర పాట్లు లేకుండా చూసుకోవాలని,తల్లిదండ్రులకుఅవగాహనకల్పించాలనిసూచించారు. సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ చంద్ర మైత్రి సుధ, లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్త రహీన బేగం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వార్డు ప్లానింగ్ సెక్రెటరీలకు ట్యాబ్‌లు అందజేత

**పులివెందుల మేజర్ న్యూస్** : జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ లో ఇదివరకే డ్రోన్ ఫ్లై చేసి ఉన్నారు. రీ సర్వేలో ముఖ్యమైన ప్రక్రియలు అయినటువంటి ఆర్క్– జిఐఎస్, వెక్టరైజేషన్, ఎల్పీఎం మరియు పిపిఎం తయారు చేయుటలో వార్డ్ అడ్మిన్ ప్లానింగ్ సెక్రటరీలకు విజయవాడ సిడిఎంఏ ఆఫీస్ నుంచి వచ్చినటువంటి జిఐఎస్ఎక్స్పర్ట్స్ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ వివినరసింహారెడ్డివార్డుప్లానింగ్‌సెక్రెటరీలకురీ సర్వే చేయుటకు ఉపయోగించే ట్యాబ్ లను అందించారు. మునిసిపల్ రెవెన్యూ అధికారి ముని కుమార్,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్,మునిసిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రఘునాథ రెడ్డి,సచివాలయ అడ్మిన్ సెక్రెటరీ లు ప్లానింగ్ సెక్రెటరీ లు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డు

జేఎన్టీయూ పులివెందుల అధ్యాపకురాలు శేష మహేశ్వరమ్మ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని జేఎన్టీయూ కళాశాలలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ కే. శేష మహేశ్వరమ్మ బెస్ట్ టీచర్ అవార్డు జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగ జనార్ధన్ రిజిస్ట్రార్ శశిధర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. సూర్య నారాయణ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో సంక్షోభ పాలన చేస్తున్న జగన్



- టిడిపి ప్రకటించిన హామీలు నెరవేర్చడమే ప్రధాన లక్ష్యం
- వైకాపా అక్రమ కేసులు, కక్ష్య సాధింపు తప్ప.. ఒరిగిందేమి లేదు
- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న సిఎం జగన్ సంక్షేమం పేరుతో సంక్షోభ పాలనకొనసాగిస్తున్నట్లుటిడిపి మండల పరిశీలకుడురఘునాథ్‌రెడ్డిఅన్నారు. బుధవారం మండలంలోని కుప్పాలపల్లి గ్రామంలో టిడిపి నాయకులు చాపాటి రామిరెడ్డి, రామగంగిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, బాబుల్‌రెడ్డి, శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి అక్రమ కేసులు, కక్ష్య సాధింపులు తప్ప, కరువుతో అల్లాడుతున్న రైతుల ఆక్రందన పట్టలేదని, ఒరిగిందేమి లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేపట్టే వ్యతిరేకవిధానాలతోప్రజలు చాలా నష్టపోతున్నారని ఆవేదన చెందారు. అధిక ధరలతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. గడిచిన నాలుగు న్నరేళ్ల వైకాపా పాలనలో ఎక్కడా కానీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. టిడిపి ప్రకటించిన హామీలను నేరవేర్చడం ప్రధాన లక్ష్యమని, రాష్ట్రం ప్రగతి బాట పట్టాలంటే టిడిపి అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందన్నారు. టిడిపిమండలకన్వీనర్‌రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్య క్షుడు రామగంగిరెడ్డి, రమణ, వీరభద్ర, మహమ్మద్, డక్కారమేష్, సయ్యద్ పీరా, మల్లికార్జున, వెంకటయ్య,వేమాకుమార్, ఈశ్వ రయ్య, భాస్కర్ తదితరటిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిట్వేలి ప్రతిష్టను ఢిల్లీ వరకు తీసుకెళ్లిన కస్తూరిబా విద్యార్థులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో కస్తూరిబావి విద్యాలయం పేద విద్యార్థులు చదువుకోవడానికి బడి మానేసిన అనేక మంది నిరుపేదలైన విద్యార్థులు కస్తూరిబాలో చేర్చి వారిని నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికి తీసి జిల్లా రాష్ట్రం దాటి దేశ రాజధాని వరకు వెళ్లిందంటే ఆ విద్యార్థుల గొప్పతనాన్ని విద్యార్థికి విద్య నేర్పించిన గురువు గొప్పతనాన్ని కచ్చితంగా చిట్వేలి మండల ప్రజలు స్వచ్ఛంద సంస్థ ప్రముఖులు రాజకీయ నాయకులు అభినందించాలి డాన్స్ ,యోగాసనాల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేకం ఉన్నప్పటికీ కస్తూరిబా పాఠశాల విద్యార్థిని ప్రతిభ ఈ స్థాయిలో ఉందంటే నిజంగా ఆ విద్యార్థికి గర్వ కారణము అయినప్పటికీ మన చిట్వేలి మండలానికి ఎంత గొప్ప పేరు వచ్చిందో ఊహించుకోవచ్చు చిట్వేలు కస్తూరిబా పాఠశాలలో పి ,శ్రీ వర్షిణి 9వ తరగతి , తేజశ్రీ అండర్- 12 7వ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిం చడానికి ఢిల్లీ తొందరలో వెళ్ళవలసి ఉంది రాష్ట్ర స్థాయిలో వారి ప్రతిభను గుర్తించి వారిని దేశ రాజధాని ఢిల్లీ లో ప్రదర్శన ఇవ్వడానికిఎంపికచేశారు డాన్స్ పోటీ లలో కూడా ఈ పాఠశాల దేశస్థాయిలో తమ ప్రతిభను చాటుతుంది గంగాప్రియ -14 సోలో డాన్స్ 9 వతరగతి , ఎం లాహిరి గ్రూప్ డాన్స్ శిరీష వర్ణిత అండర్ 14 ఎనిమిదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో చిట్వేలి మండల ప్రతిభను దేశస్థాయిలో ఇనుమండింప చేశారు ఇంకా అన్ని రకాల సదుపాయాలు ఇలాంటి పాఠశాలలో కల్పిస్తే ఎంతటి గొప్ప స్థానాన్ని అయినా అదు రోహిస్తారు వారి నైపుణ్యం పేద విద్యార్థుల గొప్పతనం పదిమందికి ఆదర్శం పేద ఇంటిలో కూడా సరస్వతీ పుత్రికలు ఉంటారంటే ఇలాంటి ఉదాహరణలు చూసిన తర్వాత కచ్చితంగా ప్రతి ఒక్కరూ నమ్మాలి నమ్మి తీరాలి ఈ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు

# మిట్స్ లో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన

– ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్‌ఆఫ్‌టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మాదకద్రవ్యాల దుర్విని యోగంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఆర్‌డి.ఓ.ఎం.ఎస్ మురళి హాజయ్యారు.కళాశాలప్రాంగణంలోగల వసతి గృహాలను నిర్వహిస్తున్న వారిని మరియు విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు ఎంతో మంది ఎన్నోవిధాలుగా వాటిని అడ్డుకట్ట వేయడానికి అనేక విధాలుగా ప్రయత్ని స్తున్నారన్నారు .మాద కద్రవ్యాల అరికట్టడం అందరి బాధ్యత అని,ఒక స్ఫూర్తిగా దీనిని ముందుకు తీసుకు వెళ్లాల న్నారు. తల్లిదండ్రులు పట్టించుకోక పోడం, ఉద్యోగ సమస్య వంటివి యువత మత్తుకు అలవాటు పడేందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చునని, చిన్న వయసులోనే పిల్లలు మత్తుకు అలవాటు పడుతున్నారని ఆయన అన్నారు. అనంతరం మదన పల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజనేయులు మాట్లా డుతూ ప్రస్తుతం సమాజం లో యువతరం భవిష్యత్తునునాశనంచేస్తున్న వాటిలో మాదకద్రవ్యాలు (డ్రగ్స్) ఒకటని,పోలీసు శాఖ ఎంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుం టున్నప్పటికీ మాదకద్రవ్యాల సరఫరా మాత్రం ఆగడంలేద న్నారు. సరదాగా సిగరెట్లు, మద్యంతో మొదలవు తూ డ్రగ్స్ తీసుకోవడం వరకు ఇది దారితీస్తోం దని,డ్రగ్స్ మనకు మనం మన జీవితాల్లోకి ఆహ్వానించుకునే మహమ్మారిఅనిఅన్నారు.కళాశాలలు ,విద్యా సంస్థల్లో డ్రగ్స్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేసినట్లు,విద్యార్థుల్లో చైతన్యం తెచ్చి మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యువత సకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ ,కురబలకోట తహసిల్దార్ భీమేశ్వర రావు,ప్రశాంత్ ట్రైన్నీ డి.ఎస్.పీ, ముదివేడు ఎస్.ఐ.ముబీన్ తాజ్,దిలీప్ కుమార్ ఏం పీడిఓ,వైస్ ప్రిన్సిపాల్ కమల్ బాషా,అడ్వైసర్ ఆర్ అండ్‌డిడాక్టర్‌తులసీరామ్ నాయుడు, ఎన్.ఎస్.ఎస్ కో–ఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది

బీటెక్ రవితో అడిగేద్దాం – మా రెడ్డి జయ భరత్ రెడ్డి



**తొండూరు మేజర్ న్యూస్ :** బాబు షూర్యుటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బీటెక్ రవి తో అడుగేద్దాం కార్యక్రమాన్ని టిడిపి ఇన్-చార్జ్ శ్రీ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి తొండూరు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టిడిపి అధినేత చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని మండల ప్రజానీకానికి తెలియజేస్తూ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా బుధవారంపులివెందుల నియోజ కవర్గం తొండూరు మండలం మల్లెల గ్రామంలో టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం-జనసేన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రా లను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని జయభరత్ రెడ్డి కోరారు. కార్యక్ర మంలో తొండూరు మండల ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి,మల్లెలటీడీపీనాయకులు చింతకుంట నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, భాస్కర్, తదితర టీడీపినాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో రేపు శుక్రవారం నాడు సివిల్స్, పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత సర్వీసులవిజేత, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎంతోమంది అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి ఐ.ఏ.యస్., ఐ.పి.యస్. ఐ.యఫ్.యస్.. ఐ.ఆర్.యస్., అన్ని గ్రూప్స్ పోటీ పరీక్షల యందు ఉత్తమ ర్యాంకర్లుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేర్చిన, సి.యస్.బి. ఐ.ఏ.యస్. అకాడమీ ఫౌండర్ శ్రీమతి బాలలత హాజరవుతున్నారని వివరించారు. రాయచోటి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలు, పబ్లిక్ పరీక్షలలో ఉన్న భయాన్ని సందేహాలను అపోహలను నివృత్తి చేసుకొనుటకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రాయచోటి పరిసర ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నామని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తపాల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు హరినాధమూర్తి పేర్కొన్నారు.గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాల ఉద్యోగులకు పెన్షన్ తో పాటు అన్ని అలివేన్స్ వర్తింప చేయాలన్నారు.అలాగే గ్రూపు ఇన్సూరెన్స్ 5 లక్షలు గ్రాడ్యుటీ 5 లక్షలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. 12,24,36, సంవత్సరాలు సర్వీస్ గల తపాల ఉద్యోగులకు ప్రమోషన్లు వర్తింపజేయాలన్నారు.తపాల ఉద్యోగులు సెలవు పెట్టినప్పుడు వర్క్ లోడ్ కు సంబంధం లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తపాల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటరమణ, బిపిఎంలు పవన్ కుమార్, నితిన్, గంగాద్రి రెడ్డి బాబు మహాదేవి తదితరులు పాల్గొన్నారు

# పోరుమామిళ్ల సిహెచ్‌సి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ సలహాదారు నాగార్జున్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** బుధవారం పోరుమామిళ్ల సిహెచ్ సి 50 పడకల ఆసుపత్రి ప్రభుత్వ సలహాదారు పి నాగార్జున రెడ్డి అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత డాక్టర్ల ను మరియు ఆసుపత్రి సిబ్బందిని పూర్తిగా నియమించడం జరిగిందని, గతంలో ఇద్దరు ముగ్గురు డాక్టర్లు మాత్రమే ఉండేవారిని, ప్రస్తుతం పోరుమామిళ్లలో 8 మంది డాక్టర్లు ఉన్నారన్నారు. ఇప్పుడు 50 పడకల ఆసుపత్రి చేసి అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ప్రజలందరూ అనారోగ్యంతో ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని మందులు, సెలైన్ బాటిల్స్, రక్తము ఉచితంగానే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిస్థాయిలో డాక్టర్లను, సిబ్బందిని నియమించడం జరిగిందని అన్నారు.



# ఘనంగా ఎన్ఆర్ఐ కోడూరు రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

## మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** సేవ భావం కలిగిన ఎన్ఆర్ఐ కోడూరు రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కమలాపురం మండల పరిధిలోని బీడీ కాలనీలో ఎంపీపీ పాఠశాల నందు విద్యార్థుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆయన మిత్రుడు కమలాపురం మాజీ ఎంపీటీసీ వల్లెల సునీల్ రెడ్డి, పాఠశాల నందు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి ఆయనే స్వయంగా వడ్డించారు, అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ నా మిత్రుడు మంచి మనసు సేవాగుణం కలిగిన వ్యక్తి అని అన్నారు, ప్రతి సంవత్సరం నా మిత్రుని పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఏదో ఒక రూపంలో సేవా దృక్పథంతో మంచి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు, అదేవిధంగా ఈ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో నా మిత్రుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, వారికి భోజనాలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమయ్యే కంబాక్స్, ఎగ్జామ్ ప్యాడ్ లు తదితరవస్తువులుపంపిణీ చేయడం జరిగింద న్నారు, నా మిత్రుడు పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల సమక్షంలో చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# పేదల సంక్షేమమే వైసిపి ఎజెండా : ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి మేజర్ న్యూస్: పేదల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వెల్లడించారు. కలికిరి మండలంలోని సంద్రా వారి పల్లి గ్రామపంచాయతీలో గడపగడప కార్యక్రమం నిర్వహించి పేద ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా కులాలకు ఆతీతంగా నేరుగా లబ్ధిదారునిఖాతాలో చేరవేయడం ఒక జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని, గతంలో ధ్రువ పత్రాల కోసం దాదాపు 20 నుంచి 30 కిలోమీటర్లు పోయి రెండు మూడు రోజులు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదప్రజల అభివృద్ధి కోసం పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం గ్రామంలోని సచివాలయం ఏర్పాటు చేసి వివిధ రకాల సేవలను అందు బాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని ప్రజలు దీనిని గమనించి మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పేద ప్రజలకు అండగా నిలబడే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని కోరారు. వాలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి మన ఇంటి ముంగటే సమస్యలు తీర్చే విధంగా చేశాడని, ఆరోగ్యపరంగా జగనన్న సురక్ష ఆరోగ్యాన్ని ఏర్పాటు చేసి ఇంటి వద్దనే వైద్యుల వైద్యాన్ని అందించడం జరిగిందని, ప్రపంచంలోఎక్కడా లేనివిధంగా ఒకటో తారీఖునే వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ దాదాపు 90% కంప్లీట్ చేసే విధంగా చేసే బాధ్యత తీసుకొచ్చిన ఘనత ఆయనదేననిఈసందర్భంగా తెలిపారు. అనంతరం కె వి పల్లి మండలం జడ్పిటిసి సభ్యురాలు గజ్జల శృతి, గజ్జల శీను రెడ్డి ఏర్పాటు చేసినటువంటి నూతన సంవత్సర వైసిపి క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజా లోకవర్ధన్, సీనియర్ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, సింగల్ విండో చైర్మన్ నల్లారి శ్రీకర్ రెడ్డి, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి బావాజీ, రత్న శేఖర్ రెడ్డి, శివాజీ, , నాయకులు మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మద్దిరాల మల్లికార్జున, ఎంపీటీసీ , సర్పంచ్ అరుణ, బాబురెడ్డి, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# వైకాపా ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## రాష్ట్రానికి జగనన్న ఎంతో అవసరం – గడపగడపలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీ సచివాలయం పరిధి లోని సెయింట్ ఆన్స్ స్కూల్ నుంచి ప్రారంభమై సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీ, చెన్నా రెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ షాహిదా మరియు వైస్ చైర్మన్ హాఫీజ్, జే సి ఎస్ కన్వీనర్ పార్నపల్లికిషోర్,చంద్రమౌళిఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా గడపగడప వెళ్లి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయ అని వార్డు ప్రజలను అడిగి తెలుసుకుని ఇంకాను అర్హత కలిగి ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూవైకాపా ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీ రాష్ట్రానికి ఎంతో అవసరమని రాబోవు ఎన్నికలలో మళ్లీముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కో ఆప్షన్ చంద్రమౌళి వైకాపా నాయకులు సిద్దయ్య వీరారెడ్డి శ్రీరాములు సంపత్ ఇతర వైకాపా నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు సైనికుల్లా పని చేయండి

## మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, రితేష్ రెడ్డి, విజయమ్మ

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పల్లె పల్లెకు రితేష్ రెడ్డి అన్న పాదయాత్ర కార్యక్రమం బుధవారం పోరుమమిళ్ళ పట్టణానికి చేరుకుంది. పాదయాత్రకి అపూర్వ స్వాగతం లభించింది పోరుమామిళ్ల పసుపు మాయం గా మారింది. పోరుమమిళ్ళ టౌన్ నందు రితేష్ రెడ్డి మాట్లాడుతూ పోరుమామిల్ల ప్రాంత%శీ% చేయాల్సిన అభివృద్ధి చాలా వున్నది.వైఎస్సార్సిపి పార్టీ వారు గతం ఇచ్చిన హామీలు అన్ని గాలికి వదిలేశార న్నారు. కాశినాయన మండల ఎగువ ప్రాంత చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అధిస్తామని, కలసపాడు మండలానికి వెలుగొండ నీరు తేవాలని ఈ ప్రాంతంలో పరిశ్రమ మరియు హార్టికల్చర్ హబ్ తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే తీసుకురావడం జరుగుతుందన్నారు పోరుమమిళ్లలో వైఎస్ఆర్సీపీ భూ కబ్జాలకు అంతే లేదన్నారు. ఇక్కడ వున్న ఎం.ఎల్.సి ఏమి చేస్తునరని పేర్కొన్నారు. జరగబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ సైనికుల్లా పనిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని నాయకులు కోరారు. కార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి,ఉక్కు ప్రవీణ్ ,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం బాధ్యులు బొజ్జ రోషన్న , జనసేన బద్వేల్ ఇంఛార్జి రమేష్ మరియు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, చెరుకూరి చంద్రాయుడు,నడిపి వెంకటసుబ్బయ్య, కొండా కృష్ణ రెడ్డి,సీత వెంకటసుబ్బయ్య ,సీత బాలాజీ , ఇమామ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ భాష, సుబ్బారావు, మస్తాన్, కరిముల్లా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు



# ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి ఉద్యోగుల నిరసన



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి ఉద్యోగుల నిరసన కార్యక్రమం రెండవ రోజు కొనసాగుతుంది. గత కొన్నిసాంవత్సరాలుగా అంగన్వాడి వర్కర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరుతూ ఉన్నప్పటికీ గత ప్రభుత్వాల బాటలోనే ప్రస్తుత కూడా నిర్లక్ష్యం వహించడంతో అంగన్వాడి కార్యకర్తల యూనియన్ సమ్మెకు పిలుపును ఇచ్చింది. అంగన్వాడి యూనియన్ నియోజకవర్గ అధ్యక్షురాలు గంగాభవాని మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా మహిళల మని చూడకుండా బెదిరిస్తూ అంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం యొక్క మెడలు ఉంచి అంగన్వాడి వర్కర్స్ యొక్క దెబ్బ ప్రభుత్వానికి రుచి చూపిస్తామని హెచ్చరించారు.

## వైయస్సార్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమితులైన సంజీవి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరుకు చెందిన ఎస్ఎల్ వి సంజీవి వైసిపి పీలేరు మండల ఉపాధ్యక్షునిగా నియమితుల య్యారు. వైసిపి ఆవిర్భావం నుండి ఇతను కార్య కర్తగా ఉన్నారు పార్టీకు సంజీవి చేసిన సేవలను పేదవారికి ఆర్థికంగానూ ఇతర సలహాల విషయం లోనూ చేయూత ఇవ్వటంతో గుర్తించిన శాసనసభ్యుడు, మంత్రి, ఎంపీ స్థానిక మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియ మించారు. పదవీకాలం ముగిసినతర్వాతమండల పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా సంజీవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఉపాధ్యక్షుని పదవిని ఇచ్చిన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ 2024లోవచ్చేఎన్నికలలో వారికి గెలుపుకు తీవ్రంగా కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీలకు సంపూర్ణ మద్దతు తెలిపిన పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఆదేశాల మేరకు సంపూర్ణ మద్దతుతో అంగన్వాడీలు చేస్తున్న ధర్నాకు రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ నాయకులు, తదితరులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అంగన్వాడీలకు చక్కటి జీతాలను పెట్టి వారి బాగోగులు తెలుగుదేశం ప్రభుత్వమే చూస్తూ ఉండేదని అయితే ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలకు జీతాలు పెంచకపోవడంతో పాటు వారికున్న బెనిఫిట్స్ను ఇవ్వకపోవడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్యానికి తార్కాడమని పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు .అదేవిధంగా సంపూర్ణ మద్దతుతోపాటు వారితో కూడా నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని, అంగన్వాడీల నుంచి ఉద్దేశించి మాట్లాడుతూ పంతగాని మాట్లాడుతున్న సందర్భంలో అంగన్వాడీలు తప్పట్లతోనూ, జేజేలుతోను మార్మోగించారు. నిత్యం వారిక అందుబాటులో ఉండి వారికి మద్దతు తెలుపుతూవుంటానని పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు నాయకురాలు శ్రీలక్ష్మి, రమాదేవి ,సరోజ తదితరులు తోపాటు అన్ని మండలాల్లో చెందిన అంగన్వాడీలు, తెలుగుదేశం యువత నాయకులు బొక్క సం సునీల్, దళిత నాయకులు కూని చంద్రయ్య బీసీ నాయకులు అమర్ కస్తూరి దినేష్ నాయుడు హరి తది తరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ మద్ధతు

### – సంఘీభావం తెలిపిన శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీలో న్యాయ పరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగ న్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకి చేరుకుంది. రెండో రోజైన బుధవారం ఈ సమ్మెకు శ్రీరామరామాంజ నేయులు ఆధ్వ ర్యంలో జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షల ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని,మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యం అరి కట్టాలని,ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, పెండింగులో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే విడుదలచేయాలని,ప్రీస్కూల్ బలోపేతం చేయాలని తదితర డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. మదనపల్లిలో అంగన్వాడీ యూనియన్ నాయకు రాలు మధురవాణి ఆధ్వర్యంలో 500 మంది అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ అండ్ వర్కర్స్ చేస్తున్న సమ్మెలో పాల్గొని వారికి సంఘీ భావం తెలిపి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి అందజేసే విధంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి అనిత,స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సుప్రీమ్ హర్ష,ఉపాధ్యక్షుడు జనసేన సోను, అరవింద్, గని, మంజు, చరణ్, గణేష్, వినయ్, పురుషోత్తం పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు గుదిబండగా మారిన జీవో 21, 31ని రద్దు చేయాలి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** స్థానిక అంబేద్కర్ సర్కిల్‌నందుఆటో కార్మికులు బుధవారం ఉదయం నిరసన దీక్ష చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగాఉన్న ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు ఫిఎఫ్, ఈ.యస్ ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే విదంగా ఈ నెల 14వ తేదీన జరుగనున్న రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి జరిమానాలు పెంచే జీవో 21, 31 రద్దు చేస్తామని ప్రకటన చేయాలని అలాగే భారీగా పెంచిన డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్, విద్యుత్ చార్జీలు ధరలు తగ్గించి డ్రైవర్లకు జీవనో పాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆటోవర్కర్స్‌యూనియన్‌నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ హుస్సేన్ డిహెచ్‌పి ఎస్ జిల్లా కార్యదర్శి మునయ్య, కమ్యూనిస్టు పార్టీ నాయకులు జేమ్స్ జయానందం, బాలి వీరారెడ్డి, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయ కులు సుబ్బరాయుడు, ముల్లా మహబూబ్బాషా, మౌలాలి, రామకృష్ణ, చెన్నకృష్ణ, రవి, సుబ్రహ్మణ్యం, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### – ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేపట్టిన సమ్మె పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి,సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలనిఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పోరుమామిళ్లలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న రమ ణారెడ్డి మాట్లాడుతూ, అధికారంలోనికి రాకమునుపు ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి,వారి సమస్యలపై నిరంకుశ విధానాన్ని అవలంబించడం సరికాదన్నారు. చాలీచాలని జీతంతో బతుకులు వెళ్లదీస్తూ, కుటుంబాలను పోషించలేక సతమతమ వుతున్నారనీ,ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రం మాదిరికనీస వేతనం ఇరవై ఆరువేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 20 నుండి 30 సంవత్సరాలు ప్రజలకు సేవలందించిన వారికి, పదవీవిరమణ తర్వాత పెన్షన్ మరియు గ్రాట్యుటీ అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. లేకపోతే వీరి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. నెలవారీ గ్యాస్ బిల్లులు, టి.ఎ,డి.ఎలు, సెంటర్ల బాడుగలు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం ఎంతవరకు సబబో ఆలోచించుకోవాలన్నారు. పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు సరఫరా చేసే ఆహార పదార్థాలు నాసిరకంగా ఉండటంతో పాటు, సరియైన ప్యాకింగ్ లేని కారణంగా నిల్వచేయడం లో చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. .ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకుడు బి.సుబ్బారెడ్డి, సిఐటియు నాయకుడు భైరవప్రసాద్, యుటిఎఫ్ నాయకుడు చెన్నయ్య, అంగన్వాడీ సంఘ నాయకు రాళ్లు,కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి

### రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు బోదేషా

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గంలో పాటు చుట్టుపక్కల నియోజకవర్గాలలోని ఆటోకార్మికులసంక్షేమానికి ఎల్ల వేళలా కృషి చేస్తున్నానని ఆర్థికంగా వారికి ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటున్నానని. బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బోదేశా తెలిపారు ఈ యూనియన్ 2014లో ఏర్పాటు చేశామని సుమారు 400 మంది ఆటో డ్రైవర్లకు లైసెన్సులు ఇప్పించానని కార్మికుల కుటుంబాలలో శుభకార్యములు జరిగితే 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని ప్రమాదాలు జరిగితే ఆర్థిక సహాయంతో పాటు అధికారులతో సంప్రదించి వారి తరపున కూడా వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడం జరుగుతుందని. ఇప్పటి వరకు 150 మంది ఆటో కార్మికులను ఆదుకున్నామని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులలోని గర్భిణీ స్త్రీలకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేస్తున్నామని గర్భిణీలు ఫోన్ చేస్తే ఉచితంగా ఆసుపత్రులకు చేర్పించుచున్నామని ప్రసవం తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా వారి ఇండ్లకు చేర్పించుచున్నామని. అలాగే వృద్ధులకు కూడా ఆటో సౌకర్యం కల్పిస్తున్నామని యూనియన్ లో ఇదివరకు 400 మంది సభ్యులు ఉన్నారని ఇంతవరకు 40 మంది కార్మికులకు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో 40 మందికి ఇండ్ల పట్టాలు కూడా మంజూరు చేయించామని తెలిపారు. అనవసరంగా ఎవరైనా కార్మికులపై దౌర్జన్యాలకు దిగితే అందరం ఏకమై ప్రతిఘటిస్తూ కార్మికులకు న్యాయం చేస్తున్నామని ఆర్థిక స్థితి లేని పేదవారు ఆటోలు నడుపుకొని జీవించాలనే వారికి బ్యాంకుల ద్వారా రుణాలు కూడా మంజూరు చేస్తున్నామని. బిస్మిల్లా



ఆటో యూనియన్‌కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్ని విషయాలలో సహాయసహకారాలుఅందిస్తు న్నారని అన్నివేళలా ఆదుకుం టున్నారని బోదేషా తెలిపారు. వివరాలకు 8184804492 పై గల నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు.



## ఎస్ .ఎఫ్ .ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### -జిల్లా అధ్యక్షులు గండి సునీల్ కుమార్

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఈనెల 18,19వ తేదీ తేదీలలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు. బుధవారం పోరుమామిళ్లలోని స్థానిక ఎస్సీ హాస్టల్ లో మహాసభ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ..విద్యారంగ సమస్యల పరిస్కారంకోసంఅధ్యయనం, పోరాటం నినాదం తో, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంగా 1970 డిసెంబర్ లో ఏర్పాటైన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) అప్పటి నుండి ఇప్పటివరకు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సంఘటితం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యారంగం బలోపేతం కోసం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వారు తెలిపారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చి బలవంతంగా రాష్ట్రాలలో అమలు చేస్తుందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న పేద విద్యార్థులంతా విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీల అమలుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, కావున ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ ఉపాధ్యక్షుడు ఎద్దు రాహుల్, సహాయ కార్యదర్శి వీరపోగు రవి, నాయకులు విజయ్ భాస్కర్, గుర్రప్ప సుబ్బయ్య లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం:విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం పోరాటాలే శరణ్యం

### - ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి



**కలసపాడు మేజర్న్యూస్ :** విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగురవి. బుదవారం కలసపాడులోని స్థానిక ఎస్.కె జూనియర్ కళాశాల అవరణంలో మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని విద్యావ్యవస్థలో రోజుకో జి.ఓ తీసుకొస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్మీడి యట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించ కుండా విద్యార్థులజీవితాలతో చెలగాటం అడుతుంద న్నారు. పాఠశాలల విలీనం ధ్వారా గ్రామీణ ప్రాంతవిద్యార్థులనువిద్యకు దూరం చేస్తుందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాల లోనేపాఠ్యపుస్తకాలు,స్టేషనరీ అమ్ముతూ విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తు న్నాయని వారు అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరాలు. ప్రభుత్వ విద్యారంగ భోలేపేతం కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు మరిన్ని పోరాటాలకుసిద్ధంకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్ రవి , భాస్కర్ , ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు శైలు, కిరణ్ కుమార్ రెడ్డి, సమీరా, అనూష, స్పందన, ముంతాజ్, పద్మావతి, నాగరాజు, కళ్యాణ్ గురు సాయి కుమార్ రెడ్డి, నవీన్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చలో కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలి

**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :**
పోరుమామిళ్ల మం దలం టేకురుపేట సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కొరకై డిసెంబర్ 14 15 తేదీల్లో కలెక్టరేట్ వద్ద జరుగు 36 గంటల నిరసన ధర్నా చేయాలని ,ఆ కారణంగా పిహెచ్సి నందు సూపర్వైజర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ ..ఆశా వర్కర్లకు పని భారం ఎక్కువగా పెడుతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం, 24 రిజిస్టర్ లతో సతమవుతవుతున్న ఆశలకు మరింత పనిభారం పెంచుతూ ఉందన్నారు.టీవీ, క్షయా, క్యాన్సర్, దగ్గు, జలుబు, ఎయిడ్స్, ఇంకా తదితర జబ్బులు ఉన్నటువంటి ప్రతి వ్యక్తి "గళ్ళ"ను ఆశ వర్కర్లే ప్రత్యక్షంగా తీసుకొని పోయి ల్యాబ్ కు చేరవేయాలని అక్కడి నుంచి మరల రిపోర్టు తేవాలనీ డాక్టర్లు పని చెప్పడం చాలా దుర్మార్గమని వారన్నారు .ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత విచ్చలవిడిగా ఆశ వర్కర్ల పైన పెద్ద ఎత్తున పనిభారంపెట్టితిండి తిప్పలు లేకుండా పనిచేపిం చడం సిగ్గుచేటని వారన్నారు. పదివేల జీతం రెండుదఫాలుగాజీతంగా వేయడం దుర్మార్గ మన్నారు.ఆశావర్కర్లు ఏఎన్ఎం లు సొంత పను లు చేయకుంటే వారం రోజులుగానీ, పది రోజు లుగానీ జీతాలు కట్ చేస్తావున్నారనీ వారన్నారు. ఇలాంటిఏఎన్ఎం లను జిల్లావ్యాప్తంగా పరిశీలించి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవా లన్నారు. ఈరోజు ఆశ వర్కర్లు ప్రాణం తెగించి కరోనాలో పని చేసినటువంటి దేవతామూర్తులని వారన్నారు. ఇలాంటి వారికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు అన్నారు . ఆశ వర్కర్లకు మెడికల్ లీవులు కల్పించాలి వారికి రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలి పింఛన్ సౌకర్యం కల్పించాలని ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలి అనివారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరళ ఒక పెద్ద ఎత్తున విజయవాడ అలంకార్ సెంటర్ దద్దరిలేటట్టు ధర్నాకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పోరుమామిళ్ల మండలం బొజ్జా చిన్నయ్య ,ఆశ వర్కర్ల మండల నాయకులురాళ్ళుఆదిలక్ష్మమ్మ,మాబుచాన్,లక్ష్మీదేవి, సుబ్బమ్మ వెంకటసుబ్బమ్మ, సుజాత జరీనా, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా సమితి మొదటి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### ఏవి.రమణ రైతు నాయకులు



**మైదుకూరు మేజర్న్యూస్ :** ఈనెల 17వ తేదీ మైదుకూరులో జరిగే రైతు సేవా సమితి వైయస్సార్ కడప జిల్లా మొదటి మహాసభను రైతులు, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి .రమణ అన్నారు.ఈరోజు మైదుకూరు పట్టణంలో సమితి ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా స్వతంత్రంగా రైతు సేవా సమితి పేరుతో జిల్లాలో రైతు సమస్యలతో పాటు , ప్రజా సమస్యల పై కూడా ఉద్యమాలు నిర్వహిస్తున్న రైతు సేవా సమితి ఈ మహాసభలో గత సంవత్సర కాలంగా జరిగిన ఉద్యమాల పైన సమీక్షించుకొని సంఘ నిర్మాణాన్ని మరింత స్థాయిలో పటిష్టపరచుకొని భవిష్యత్తులో జిల్లాలోని పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకునే విధంగా రైతుల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వాల నిర్ణయాలను సమీక్షించుకొని రైతు సేవాసమితి ఇతర ప్రజా సంఘాలను రైతు శ్రేయోభిలాషులను కూడా కలుపుకొని ఉద్యమించే విధంగా చర్చించుకునే ఈ మహాసభలో రాజకీయాలకతీతంగా జిల్లాలోని రైతులు, రైతు శ్రేయోభిలాషులు పాల్గొని మహాశివుడు జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రమణతోపాటు సమితి మైదుకూరు నియోజకవర్గఅధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు ,సహదేవుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు సమితి సభ్యులు కత్తి నాగిరెడ్డి, రాజా, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరులో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**దువ్వూరు, మేజర్న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించారు.బుధవారంఅయ్యప్ప నామస్మరణతో మారుమోగినదువ్వూరు పురవీధులు అశ్వమేధ వాహనంపైఊరేగిన హరిహర సుతుడు,సాంప్రదాయ దుస్తులలో దీపం పట్టుకున్న మహిళలు, విచిత్ర వేషధారణ, మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి గ్రామోత్సవంను అయ్యప్ప స్వామి భక్తులు, శ్రీనివాస గోవింద భక్తులు అంగరంగ వైభవంగానిర్వహించారు, బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలతో పాటు మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మహిళలు సాంప్రదాయ దుస్తులలో దీపాలు వెలిగించి ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం జరిగింది.కన్నె స్వాములు కలశంతో పురవీధుల గుండా స్వామివారి గీతాలతో ఆకట్టుకోవడం జరిగింది. గ్రామంలోని పురవీధుల గుండా అశ్వమేద వాహనం పై ఊరేగింపుగా రాగా గ్రామస్తులు స్వామివారికి కాయ కర్పూరం అంద జేశారు.అనంతరం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు, అయ్యప్ప స్వామి కమిటీసభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేశారు. అయ్యప్పస్వాములకు, శ్రీ వెంకటేశ్వర గోవింద స్వాములకు, భక్తులకు(బిక్ష)అన్న ప్రసాదము కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.



## నేడు డయల్ యువర్ డిఎం



**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల ప్రజా రవాణా సంస్థ డిపో కార్యా లయంలో గురువారండయల్యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గురు వారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 9959225780 సెల్ నంబరుకుఫోన్ చేయాలన్నారు. అంతేకాకుండాప్రతినెల14వ తారీకు ప్రయాణికులు ఏదైనా సమస్యలు ఉంటే డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళితే సత్వరమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాట్సాప్ ద్వారా ఈ నెంబర్ తమ సమస్యలను తెలియజేయ వచ్చని అయన పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చెన్నూరు మేజర్న్యూస్ :** మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన నాగినేని వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ సమాచారాన్ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి దృష్టికి వైసీపీ నాయకుడు రఘురామిరెడ్డి తీసుకోనిపోవడం జరిగింది ఆయన వెంటనే స్పందించి ఆ కుటుంబానికితన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ పోచమరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ద్వారామృతునికుటుంబసభ్యులకు5వేలరూపాయలుఆర్థిక సాయాన్ని వైసీపీనాయకులురఘురామిరెడ్డిఅందించారు.కార్యక్రమంలోయర్రన్న పాల్గొన్నారు.



# సాధికార కాదు ..సామాన్యులను వేధించిన వైసీపీ యాత్ర

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్** : రాజంపేటలో వైసిపి ఆధ్వర్యంలో నిన్న జరిగిన "బస్ యాత్ర" సామాజిక యాత్ర ఎంత మాత్రం కాదని అది సామాన్యులను వేధించిన వైసీపీ యాత్ర అని, తెలుగుదేశం పార్టీ హాయంలో విద్య దీవెన పథకానికి అంబేద్కర్ పేరు పెడితే ఆ పేరును తొలగించి జగన్ విద్య దీవెన అనే పేరు పెట్టుకుని మళ్ళీ సామాజిక సాధికార యాత్ర పేరుతో దళితులను, ఎస్టీలను, మైనార్టీలను మోసం చేయడం వైసీపీకి తగదని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ధ్వజమెత్తారు. బుధవారం నాడు రాజంపేటలో జరిగిన సామాజిక సాధికార యాత్ర ను ఖండిస్తూ రాజంపేట పట్టణం బత్యాల భవన్ లోని నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు మీడియా సమావేశాలు నిర్వహించి ఘాటైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ రాజంపేటలో వైసీపీ నాయకుల బల నిరూపణ కోసం రాజంపేట పట్టణాన్ని అష్టది గ్బంధనం చేసి, డ్వాక్రా మహిళలను, పాఠశాలలో చదువుతున్నచిన్నారులనుకళాశాలలో చదువుతున్న విద్యార్థులు, వైసిపి పథకాలు అందుతున్న సామాన్య ప్రజల పై బలవంతంగా స్థానిక వాలంటీర్లు వైకాపా నాయకులు కార్యకర్తలు ద్వారా ఒత్తిళ్లు తెచ్చి జగన్ వస్తున్నాడు డ్వాక్రా సంఘాలు మీటింగు పెడుతున్నాం తప్పకుండా మీరందరూ సభకు రావాల్సిందేనని వేధించి సామాన్య ప్రజలను బలవంతంగా ఆర్టిసి, ప్రైవేటు పాఠశాలల బస్సులతో జనాన్ని తరలించి సామాజిక యాత్ర సక్సెస్ అయిందని గొప్పలు చెప్పుకోవడం దారుణం అన్నారు. ఒక పక్క ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాన్ వల్ల రైతులు సాగు చేసిన పండ్లతోటలు నేలకొరిగి కోలుకోలేక వారు కంటతడి పెడుతుంటే అవేమీ పట్టించుకోకుండా వారికి సహాయ సహకారాలు అందించకుండా మా మీటింగ్ కు తప్పనిసరిగా రావాల్సిందేనని లేకపోతే పథకాలన్నింటినీ ఆపివేస్తామని వారిపై ఒత్తిళ్లు తెచ్చి సామాజిక సాధికార యాత్ర ర్యాలీకి సభకు తరలించడం విడ్డూరంగా ఉందని దుయ్యపట్టారు. ఒక డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ బుట్టా రేణుక, కడప మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు తుఫాన్ తర్వాత రాక రాక రాజంపేటకు వచ్చి నష్టపోయినపండ్లతోటలను రైతులను పలకరించ కుండా వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యంగా రైతులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల వారిని ఆదుకొని అందలం ఎక్కిస్తున్నామని డప్పులు కొట్టుకోవడం చూస్తుంటే వీరికి ఎంత మాత్రం సిగ్గు శరం లేదని అనిపిస్తుందని ఈ విషయాన్ని ప్రజలందరూ విమర్శిస్తున్నారని చెప్పారు. ఒక చిన్న సామాజిక సాధికార యాత్రకు రాజంపేటను అష్టదిగ్బంధనం చేసి ఒక రోజంతా వ్యాపార దుకాణాలన్నింటిని మూసి వేయించి వారికి కోటి రూపాయలు నష్టం కలిగించిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైసిపి ప్రభుత్వం వైసీపీ నాయకులేనని వీరు రాజంపేట చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. లిలిరాజంపేట పాత బస్టాండు నాలుగు రోడ్ల వద్ద ప్రతిపక్ష పార్టీలు నిర్వహించే చిన్న చిన్న మానవహారాలు దీక్షి బొమ్మలుదగ్ధం లాంటి కార్యక్రమాలకు పర్మిషన్ ఇవ్వని పోలీసులు ఏకంగా దగ్గరుండి ఒకటిన్నర రోజు పాత బస్టాండు ఆర్ఎస్ రోడ్డు రోడ్డును మూసివేసి స్టేజీలు కట్టించి అధికార పార్టీకి నాయకులకు వత్తాసు పలకడం చాలా దారుణం అన్నారు. ఇంట్లో జరిగే శుభకార్యాలకు స్కూల్ బస్సులు పంపిస్తే కేసులు బనాయించే ఆర్టీవో ఈరోజు వైసీపీ సామాజిక సాధికార యాత్రకు బస్సులుపంపాలనిఅన్ని ప్రైవేట్ స్కూల్లో యాజ మాన్యంపై ఒత్తిళ్లు తెచ్చి వైసీపీకి సహరించడం అన్యాయం అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ వారు కూడా 50 బస్సులు వైసీపీ సాధికార యాత్రకు పంపించడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. వైసిపి నాయకులు ఎన్ని యాత్రలు ర్యాలీలు చేపట్టిన ఏ ఒక్క ఓటరు కూడా వచ్చే ఎన్నికల్లో మీకుఓటువేయరని ఈ విషయాన్ని గుర్తుపెట్టు కోవాలని తెలిపారు. వైసీపీ ది సామాజిక సాధికార యాత్ర కాదు, యస్ సి యస్ టీ వినాశనాన్ని కోరుతూ చేసిన వైసీపీ వినాశన యాత్ర అని ఎంపీ బుట్టా రేణుక, మంత్రి మెరువ నాగార్జున కు వారి నియోజకవర్గాల్లో దిక్కు లేదు. ఆరు మండలాల్లో ఎంపిడిఓ లను బెదిరించి జనం కోసం ప్రతి మండలంకు బస్సులు ఇచ్చి, మనిషికి 200 డబ్బులు ఇచ్చి, చికెన్, మటన్ పెట్టి మహిళలను ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డి తరలించి టిక్కెట్ రాదనే భయంతో లక్షలు ఖర్చు పెట్టి బలనిరూపణ చేసుకున్నారన్నారు. వైసీపీ హయాంలో కేవలం ఒక్క వర్గానికి మాత్రమే న్యాయంజరిగిందనిఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలకు వైసీపీలో ఎలాంటి న్యాయం జరగకపోగా వారికి విలువేలేదనితెలిపారు. టీడీపీ నుంచి రాజంపేట లో ఎవరు నిలబడినా 40 వేల మెజారిటీ తో తప్పక విజయం సాధిస్తారని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు సరికాదు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులు పంతగాని ప్రసాద్ డిమాండ్



**చిట్వేలు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంటిడిపి నాయకులు కార్యకర్తలపై అధికారులు అక్రమ కేసు బణాయిస్తే సహించేది లేదని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంపగాని నరసింహ ప్రసాద్ అన్నారు. బుధవారం చిట్వేలి మండల పరిధిలోని తిమ్మయ్య గారి పల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య భూ సమస్యపై తలెత్తిన వివాదంలో టిడిపి వర్గంపై రెవెన్యూ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేయడం ను ఖండించారు. మిగిలిన వైసిపి వర్గం వారిని చూసి చూడనట్లు వ్యవరించడం ముమ్మాటికీ కక్షపూరితచర్యని తాను అన్నారు. మహిళలపై కూడా కేసుల బనాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విధమైన చర్యలు వివాదాన్నిమరింత జటిలం చేస్తాయని అధికారులు గమనిం చాలన్నారు. గ్రామ పరిధిలో మాట్లాడు కుంటే పోయే సమస్యను అధికారులు భూతద్దంలో చూపి ఏకపక్షంగా వ్యవహరించడం తగదని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ ను కోరారు. వైసీపీ వర్గం అధికారం ఉన్నదని టిడిపి వర్గం వారిని అణచివేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తాసిల్దార్ శిరీషను వివరణ అడగగా ఎవరి పైనఎలాంటి కక్షపూరిత కక్షపూరితంగా కేసులు బనాయించలేదని చట్టం ప్రకారమే వ్యవ హరిం చామని ఆమె తెలియజేశారుఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు,బాలు రామాంజులనాయుడు, కాకర్ల నాగార్జున,బాధ్యత కుటుంబ సభ్యులు కాటూరి నరసింహులు, వెంకటరమణ, టిడిపి నాయకులు బొక్కసం సునీల్, జనసేన మాదాసు నరసింహ తదితరులు పాల్గున్నారు.

# మదనపల్లిలో మహిళ అనుమానాస్పత మృతి..

## మృతదేహాన్ని పరిశీలించిన తాలూకా సిఐ. ఎన్.శేఖర్- హత్య లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**మదనపల్లి క్రైమ్ మేజర్న్యూస్** : మదనపల్లి సిటిఎం రోడ్డు, తట్టివారిపల్లె చెరువు మొరవ వద్ద చెట్లల్లో గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. మదనపల్లి సిటిఎం రోడ్డులోని తట్టి వారి పల్లి చెరువు కట్ట మొరవలో సుమారు 35 ఏళ్ళ వయసున్నగుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలోచనిపోయి ఉండడాన్ని స్థానికులు బుధవారం ఉదయం గుర్తించారు. వెంటనే మదనపల్లి తాలూకా పోలీసులకు సమాచారం అందించడంతో స్పందించిన సీఐఎన్ శేఖర్ తన సిబ్బందితో ఘటన స్థలం వద్దకు చేరుకునిమృతదేహాన్ని పరిశీలిం చారు. చనిపోయిన మహిళ వద్ద టవల్ ఇతర ఆధారాలను సేకరించి మృతదేహానికి పంచినామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. కాగా మహిళ మూడురోజులక్రితంచనిపోయి ఉందని, అందు వల్లనేమృతదేహంకుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని చెప్పారు. గుర్తుపట్టలేని విధంగా కుళ్ళిపోయి ఉం డడంతో మహిళను ఎవరైనా నిర్మానుష్య ప్రదే శానికి తీసుకొచ్చి అత్యాచారం కు వడిగట్టి ఆపై హత్య చేశారా అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అనుమానస్పద మృతిపె కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# సజ్జలు రామకృష్ణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరుకి చెందిన వైసిపి నాయకులు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ చేర్మేన్ కొండూరుఅజయ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. కాగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన సమస్యల గురించి ముచ్చటించారు. ఆయన సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.



# అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని తాహసిల్దార్ ఎదుట నిరసన



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్** : అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన సమ్మె లో భాగంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు సమ్మెబాట పట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలపై వేధింపుల పర్వం అధికమైందని ఈ దశలో అంగన్వాడీలు స్వేచ్ఛగా పనిచేయాలని చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, సాంఘిక భద్రత అయిన ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్ లతో ఈ సమ్మెను చేపడుతున్నామన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జనసేన - టిడిపి కూటమిని ఆదరించండి

## - జనసేన రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి

**మదనపల్లె,మేజర్న్యూస్** : మదనపల్లి నియోజకవర్గం,రామసముద్రం మండలంలో బుధవారం జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహి ళలతో కలసి గడపగడపకి జనసేన కార్యక్రమాన్ని ప్రజలకి కరపత్రాలు అందజేస్తూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సిద్ధాంతలను,ఆశయాలను ప్రజలలోకి చేరవేస్తూ గాజు గ్లాసు గుర్తును విస్తృతంగా తీసుకెలుతుంటే ప్రజలే ఈ వైసీపీ ప్రభుత్వం యొక్క అరాచకాల గురించి చెబుతున్నారని, ప్రజల్లో చాలా వ్యతిరేకత ఉందని రాబోయే ఎన్నికల్లో జనసేన టీడీపీ ప్రభు త్వం ఏర్పడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,జిల్లా జాయింట్ సెక్రటరీ సనావుల్లా, మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,రామసముద్రం మండల అధ్యక్షులు చంద్రశేఖర్,రెడ్డెమ్మ,క్రాంతి బంగారం,జైరాజ్, చంద్రశేఖర్, లవన్న,జనార్దన్,నవాజ్,సత్య,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

– అంగన్వాడి కార్యకర్తలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్** :అంగన్వాడి వర్కర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడి కార్యకర్తలు అన్నారు.గత కొన్నిసాంవత్సరాలుగా అంగన్వాడి వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అనేక సార్లు కోరుతూ ఉన్నప్పటికీ, గత ప్రభుత్వాల బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహించడంతో అంగన్వాడి కార్యకర్తల యూనియన్ సమ్మెకు పిలుపు మేరకు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మె లో భాగంగా రెండవ రోజు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా మహిళల మని చూడకుండా బెదిరిస్తూ నిరంకుషంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం యొక్క మెడలు ఉంచి అంగన్వాడి వర్కర్స్ యొక్క దెబ్బ ప్రభుత్వానికి రుచి చూపి స్తామని డిమాండ్లు పరిష్కరించక ˇపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిం చారు.అంగన్వాడి వర్కర్స్ యొక్క సమస్యలు పరిష్కారానికి చర్చల పేరుతో పిలిపించి సమ్మె విరమించు కోవాలని తెలపడం ప్రభుత్వ ఉన్నతాధి కారులకు మంచిది కాదన్నారు. మంగళవారం నుంచి అంగన్వాడీలు అంతా ఐకమత్యంతో సుదీర్ఘకాలం పాటు ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని, వైసీపీ అధికారంలోకి రావడానికి ముందు జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరవధిక సమ్మెకు దిగమనీ ఒక్క దువ్వూరులోనే కాకుండా రాష్ట్ర అంగన్వాడీ యూనియన్ల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అంగ న్వాడీలు సమ్మెలో పాల్గొన్నారు. ఐసీడీఎస్ కేంద్రాల వద్ద అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, హెల్పర్లు ఆందోళనలో పాల్గొన్నారు. కనీస జీతం 26 వేల రూపాయలు ఇవ్వాలని, టీఏ, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలుచేయాలని, మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని, అన్ని కేంద్రాల్లోనూ కనీస సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశారు.అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు పెంచాలని, చివరగా అందుకునే జీతంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, సర్వీసులో ఉంటూ చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు అందివ్వాలని డిమాండ్ చేశారు. యఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో 45 రోజుల పాటు వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ సెంటర్లు మూసేసి తమ నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, హెల్పర్లు ఆందోళనలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్** : అంగన్వాడీ అక్కా, చెల్లెమ్మలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ నీటి మీద వ్రాతలుగా మిగిలిపోయిందని, అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు,మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు.బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె సందర్భంగా లక్కిరెడ్డిపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగ న్వాడీలు ఆందోళనలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగన్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగావెయ్యిరూపాయలు వేత నంఅమలు చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడీ లకు గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు అమలు చేయాలని కోరినా ప్రభుత్వం అంగన్వాడీల



సమస్యలు పరిష్కారం చేయని కారనంగానే సమ్మె భాట పట్టామని సమ్మెకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లు పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమీషనర్,రాజకీయ నాయకులు, అధికారులు అనేక మంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసేంతవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సుకుమారి, ఓబులమ్మ, గౌరవ అధ్యక్షురాలు ప్రభావతమ్మ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వైకాపా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణి

అంగన్వాడీలకు మద్దతు పలికిన టిడిపి ,కాంగ్రెస్ నాయకులు – అధికారంలోకొస్తే మీ డిమాండ్లు తప్పకుండా నెరవేరుస్తాం





**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణంలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు ధర్నాను సలీమా, పద్మావతుల ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ధర్నాకు మద్దతుగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టిడిపి నాయకుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డిలువారికి మద్దతు పలికి వారితో ధర్నాల కూర్చొని ప్రభుత్వం పై వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన హామీలు ఏవి అమలు చేయడం లేదని అందువలన అంగ న్వాడీలు ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు వారికి టిడిపి కాంగ్రెస్ మద్దతు పలికినట్లు వారు తెలిపారు. అంగన్వాడీలను ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని, వేతనాలు పెంచాలని, సక్రమంగా పౌష్టిగా ఆహారాన్ని అందించాలని వారి డిమాండ్ చేశారు. గర్భిణీలకు, బాలింతలకు అమలు చేస్తున్న పిఎస్ యాప్ ను రద్దు చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేస్తున్నారన్నారు. అంగ న్వాడీలకు ఇస్తున్న ఫోన్లు సక్రమంగా పనిచేయ లేదని దీనివల్ల ఫేస్ ఐడి సక్రమంగా పనిచేయక పోవడం వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పేస్ యాప్ ను తీసేయాలని వారి డిమాండ్ చేశారు. అలాగే కూరగాయలు గ్యాస్ పాలు గుడ్లు బియ్యం నూనె తదితర సామాగ్రి సక్రమంగా ఇవ్వడం లేదని వీటికి సంబంధించిన బిల్లులు మంజూరు చేయడం లేదని దీనివల్ల కూడా పిల్లలకు సరైన న్యాయం అంగన్వాడీలు చేయలేకపోతున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీలకు చెప్పిన ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని దీనివల్ల వారితో పాటు చిన్న పిల్లలు కూడా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. టిడిపి, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వం ఉన్నప్పుడు పిల్లలకు సకాలంలో అన్ని సమకూర్చేవారని వేతనాలను కూడా సకాలంలో అందించే వారిని వారన్నారు. అంగన్వాడీల సమస్యలను వైకాపా ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని లేని పక్షంలో వారికి మద్దతుగా టిడిపి, కాంగ్రెస్ పార్టీలు అండగా ఉంటాయన్నారు. టిడిపి ప్రభుత్వము అధికారంలోకి వస్తానే అంగన్వాడి సమస్యలు లేకుండా చూడడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిని కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లికార్జున



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్** : పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి అశోక్ పై దాడిని ఖండిస్తూ అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించేలా చట్టాలు తీసుకొని రావాలని కోరారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్న సచివాలయ ఉద్యోగులపై ఇలాంటి దాడులు మళ్ళీ పునరావృతము కాకుండా దాడికి కారణమైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రేపు వెలగపూడి సెకరెట్రియేట్ లో మున్సిపల్ ఉద్యోగుల సమస్యలపై మున్సిపల్ శాఖ స్పెషల్ ఛీఫ్ సెకరట్రీతో జరిగే సమావేశంలో సచివాలయ ఉద్యోగిపై దాడి విషయం వారి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు.

# జనవరి 7 8 తేదీలలో రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్..

**కడప మేజర్‌న్యూస్** : కడప నగరం వేదిక జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 9వ రాష్ట్ర మహాసభలు జనవరి 7 8 తేదీలలో విజయవంతం చేయాలని సిద్ధవటం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు కరపత్రం ఆవిష్కరించడం జరిగిందని ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహా సభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు. మరియు నిరుద్యోగులు. మేధావులు విచ్చేసి ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. అంతేకాకుండా ఇప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం వలన రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ లో చదువుతున్నటువంటి విద్యార్థులు నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. హాస్టల్స్ లో రెగ్యులర్ వార్డెన్స్ లేక ఇన్చార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొస్తుందని దీంతో విద్యార్థులపై పర్యవేక్షణ కరువై నిత్యం విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. హాస్టల్స్ లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, కేజీబీవీలో ప్రారంభించిన ఇంటర్ కోర్సులకు అధ్యాపకులను నియమించకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టీచర్లతో మమ అనిపించే విధంగా ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది అన్నారు, అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలవాలన్నారు. ఈ విధంగా అనేక సమస్యల పైన ఈ మహాసభల్లో చర్చించి విద్యార్థులను కలుపుకొని పోరాటాలకు శ్రీకారం చుడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు హరి. కళ్యాణ్. కిరణ్. సుకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు..



# ఆసుపత్రికి వెళ్లిన సుబ్బమ్మ కనబడలేదు..



**కడప మేజర్‌న్యూస్** : కడప పట్టణం ఐటిఐ సమీపంలో చెమ్ముమియాపేటకు చెందిన రమణయ్య భార్య ఎర్రబట్టి సుబ్బమ్మ(62) సోమవారం ఉదయం ఆసుపత్రికిఅనివెళ్లిఆమె తిరిగి రాకపోవడంతో వారికి తెలిసిన వారిని, బంధువులను అడగగా ఎక్కడ కనిపించక పోవడంతో బుధవారం విలేకర్ల సమక్షంలో ఎవరికైనా కనిపిస్తే 9949193253, 967677372 ఈ నెంబర్లకు సమాచారం అందించగలరని తెలిపారు..

# ఉపాధి హామీఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల కోసం ధర్నా



పుల్లంపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల కోసం ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ రాష్ట్ర సిఐటియు యూనియన్ పిలుపుమేరకు డిసెంబర్ 18 తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు బుధవారం పుల్లంపేట ఏపీవో శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం26 వేల రూపాయలు అమలు చేయాలనిమ్యాన్ డేస్ విధానం రద్దు చేయాలని అలాగే పని దినాల్లో టార్గెట్ విధానం రద్దుచేసి మునిసిపాలిటీ పరిధిలో విలీనమైనటువంటి గ్రామపంచాయతీలలో యధావిధిగా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అక్కడ ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి చూపించాలని వారు డిమాండ్ చేశారు.మూడు సంవత్సరాల పూర్తయిన ఫీల్డ్ అసిస్టెంట్ లందరికీ ఎఫ్ టి ఈఅమలు చేయాలని అలాగే అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కల్పించాలని జె ఎం ఎస్, ఎస్ఎంఎస్ , ఎఫ్ ఏ ఎస్అనే తారాతమ్యం లేకుండా అందర్నీ ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనసాగించాలని ప్రమాదవశాత్తు మరణించి నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .అదేవిధంగా ఈ యొక్క డిమాండ్ల సాధనకు 2024 జనవరి ఐదో తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కారని ,ఈ నెల డిసెంబర్ 18వ తేదీ ధర్నా చేస్తున్న సందర్భంగా రెండు రోజులు విధులకు హాజరు కామని వారు తెలియజేస్తూ ఈ యొక్క ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్లు హరికృష్ణ ,నరే ంద్ర, సుబ్బయ్య ,వెంకటసుబ్బమ్మ , నారాయణ ,ఎల్లయ్య, లక్ష్మీనరసయ్య, నాగరాజు, నరసింహ ,రామకృష్ణ ,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

# నెలలోపు అనుబంధ కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి

### – ఎస్సీ వర్గీకరణ సాధనే అంతిమ లక్ష్యం – ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్ర మాదిగ




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యమని ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్ర మాదిగ స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఎంఆర్పిఎస్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేంద్ర మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగకపోవడం వల్ల మాదిగతోపాటు 59 ఉప కులాల వారు తీవ్రంగా నష్టపోతున్నట్లు గణంకాలతో వివరించారు. దేశంలోని ప్రధాన పార్టీలన్ని ఎమ్మార్పీఎస్ కు చట్ట బద్దత తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో ముందుకెళ్లాలని కోరారు.ఇటీవల తెలంగాణలో ఎమ్మార్పీఎస్ నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధాని నరేంద్రమోడి ఎస్సీ వర్గీకరణ న్యాయ సమ్మతమైనదని,వర్గీకరణకు అవసరమైన అన్ని కోణాలను పరిగణనలోకి తీసుకుని వర్గీకరణ చేసేందుకు మార్గం సుగుమం చేస్తానని బహిరంగంగా మద్ధతు తెలిపిన విషయం అందరూ చూశారన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణపై ఆ రెండు ప్రధాన పార్టీలు వారి వైఖరి ఏంటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఎంఆర్పీఎస్,ఎంఎస్పిలు నెల రోజుల్లోపు గ్రామ,మండల,నియోజక వర్గ,జిల్లాలల్లో అనుభంద సంస్థలైన ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి,మహిళా విభాగాల వారితో సమన్వయం చేసుకుని కమిటీలను త్వరతగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.తద్వారా ఫిబ్రవరి 10న విజయవాడలో జరిగే విశ్వరూప మహాసభకు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ అంతిమ దశకు చేరుకున్న నేపథ్యంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మన బిడ్డల భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్,ఎంఎస్పీ నాయకులు రవి,రాజా,రెడ్డిశేఖర్, గోపాల్,గంగాధర్,డేగాని కుమార్,సుధాకర్, వేణు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం : వృద్ధుడు మృతి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు లోని జూనియర్ కళాశాల మలుపు వద్ద గుర్తు తెలియని వృద్ధుని గుర్తుతెలియని వృద్ధుడు డ్రైవర్ అజాగ్రత్త వల్ల మృతి చెందిన సంఘటన పీలేరులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వృద్ధుడు రోడ్డు దాటుతుం డగానిర్మానుషంగా ఉన్న రద్దీ లేని చోట డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా వాహనం నడుపుతు వృద్ధుని గమనించకపోవడంతో ఆ వృద్ధుడు చక్రాల కింద పడి మృతి చెందాడు. వాహనము తెల్ల రాయితో లోడు తిరుపతి మార్గం నుండి మదన మదనపల్లి వైపు వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గతంలో ఇదే చోట తెల్లవారి జామున కర్ణాటక కు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న జీపును గమనించకుండా ఢీకొనడంతో పీలేరుకు చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మలుపు వద్ద ప్రమాద సూచికలు పెట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు పునరువత్తమ వుతున్నాయి. దీనిని పోలీస్ శాఖ అధికారులు గమనించాల్సి ఉంది. ప్రమాదం జరిగిన చోటే పాఠశాల జూనియర్ కళాశాల ,గుడి ఉన్నత పాఠశాల ఉన్న విషయాన్ని పోలీసు అధికారులు గమనించాలి.

# జిల్లా మెడికల్ కళాశాల ఆస్పత్రిలో క్షయ వ్యాధి గ్రస్థులకు పోష కాహారం పంపిణీ..

### మెడికల్ సూపర్ డినెంట్ పద్మాఅంజలిదేవి, ప్రిన్సిపల్ డా ఎమ్.వి.మురళీధర్

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** క్షయ వ్యాధి గ్రస్థులకు దాతల సహకారంతో పౌష్టికాహార పదార్థాలను జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపర్ డినెంట్ డా.పద్మ అంజలి దేవి మరియు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఎమ్.వి మురళీధర్ బుధవారం జిల్లా ఆసుపత్రి దాతల సహకారంతో 50 మంది క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టిక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... మదనపల్లి టిబి యూనిట్ పరిధిలో నమోదిత క్షయ వ్యాధి గ్రస్తులకు "ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అబియాన్ కార్యక్రమంలో బాగముగా క్షయ వ్యాధి గ్రస్థులకు దాతల సహకారంతో పౌష్టిక ఆహారం అందచేయడం జరుగుతుంది అని తెలిపారు..ఈ సందర్భంగా డాక్టర్ లు పాత్రికేయుల తో మాట్లాడుచు దాతలు క్షయ రోగులకు సహాయం అందించుటకు ముందుకు రావడం ఎంతో ఆనందంగా ఉంది అని, మానవతా దృక్పథంతో దాతలు ముందుకు రావాలని ప్రజలందరిని కోరారు...ఈ రోజు మదనపల్లి టిబి యూనిట్ పరిధిలో దాతలు ఎన్.మంజునాథ్ రెడ్డి , ఎన్.మల్లికార్జున్ రెడ్డి, అభిశేషా రెడ్డి , కే.మల్లక , వీరబద్ర, సయ్యద్ అర్షద్ ,డాఇంద్రకుమార్ ,సావల్లి, షాహిద్ ఖాన్ తదితరులు క్షయ వ్యాధి గ్రస్థులను 6 నెలల పాటు దత్తత తీసుకొని పౌష్టిక ఆహారం అందచేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడుతు క్షయ రోగులకు మందులతో పాటు పౌష్టికాహారం అవసరం అని, ఇందుకోసం మరింత మంది దాతలు స్వచ్ఛందముగా ముందుకు వచ్చి టిబి పేషంట్ లకు పౌష్టికాహార పదార్థాలు అందివ్వాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి వైద్యులు డా అమర్ నాథ్ రెడ్డి, డా.మారుతి రావు, డా.శశికళ , డా.అనిత , నర్సింగ్ సూపర్ డినెంట్,హెడ్ నర్స్ లు, టిబి విభాగం మదనపల్లి సిబ్బంది , శ్రీ సిబ్బాల.ప్రభాకర్,శాంతి,సుశీల,వనజకుమారి,తరుణ్ , సునీత పాల్గొన్నారు.

